విశాలాంధ్ర

వైయస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

ఆదివారం 13 జులై, 2025 | 8 పేజీలు

సమగ్రాభివృద్ధికై రాజీలేని పోరాటం : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర - మైదుకూరు : జిల్లా సమగ్రాభివృద్ధికై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని సీపీఐ కడప జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపు నిచ్చారు. మైదుకూరు నియోజకవర్గ సిపిఐ 6వ మహాసభ మైదుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. మహాసభ పొట్టి శ్రీరాములు సర్కిల్ మార్కెట్ కూడలి నుండి ప్రారంభమై రాయల్ సర్కిల్ మీదుగా జిల్లా పరిషత్ పాఠశాలకు చేరుకోవడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ భవిష్యత్తులో మైదుకూరు నియోజకవర్గం, కడప జిల్లా సమగ్ర అభివృద్ధికై భారత కమ్యూనిస్టు పార్టీ సిద్ధమన్నారు. జిల్లాలోని ప్రాజెక్టులలో నీరు ఉన్నప్పటికీ పంట కాలువలు లేకపోవడం వలన నీరుండి కూడా జిల్లాలోని రైతులు కరువులను ఎదుర్కొంటూ పంటలు పండక అప్పుల పాలు అవుతున్నారన్నారు. మైదుకూరు నియోజకవర్గంలో కేసీ కెనాల్ క్రింద సాగు చేస్తున్న పంటలకు చివరి ఆయకట్టు వరకు నీరు చేరాలంటే రాజోలి రిజర్వాయర్ ను తక్షణం యుద్ధ ప్రాతిపదికన నిర్మించాలన్నారు. మైదుకూరులో మూతపడిన దాణా కర్మగారాన్ని పునరుద్ధరించాలని, మరిన్ని కొత్త పరిశ్రమలను మైదుకూరు నియోజకవర్గంలో ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలో కూడా నూతన పరిశ్రమలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల, పంట కాలువల, పరిశ్రమల ఏర్పాటుకు భవిష్యత్తు పోరాటాలే శరణ్యమని వారు అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, పి. సుబ్బరాయుడు, పి. చంద్రశేఖర్ లు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను అన్నింటిని వెంటనే నెరవేర్చాలని, పట్టణ ప్రాంతాలలో 2 సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో 3 సెంట్లు ప్రతి పేదవారికి ఇవ్వాలన్నారు. భూమిలేని నిరుపేదలకు ఒక హెక్టారు బంజరు భూమి ఇవ్వాలని, ఇంటి స్థలాల విషయంలో, భూముల విషయంలో ప్రభుత్వం మాటతప్పితే సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ మహాసభలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి. శ్రీరాములు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి భాస్కర్, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శులు ఏ. వి. శివరాం, జె. హృదయ్ నాథ్, సిపిఐ మైదుకూరు రూరల్ మండల కార్యదర్శి ఎస్. షా వల్లి, సహాయ కార్యదర్శి ఎస్. బాలసుబ్బయ్య, సిపిఐ మైదుకూరు పట్టణ కార్యదర్శి డి. సుబ్బరాయుడు, సహాయ కార్యదర్శులు పి. పవన్, కె. జయరాజు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు బి. వి. శ్రీనివాసులు, బి. పీరయ్య, ఎస్. రంతుల్లా, బి. మఠం మండల కార్యదర్శి పి. ప్రభాకర్, సహాయ కార్యదర్శులు నారాయణ, రవి, చాపాడు మండల నాయకులు కె. రామాంజనేయులు, పుల్లయ్య, నరసింహులు, దువ్వూరు మండల నాయకులు రవి, కాజీపేట మండల నాయకులు జి. లక్ష్మయ్య,

2

శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో కన్నుల పండువగా రథోత్సవం

విశాలాంధ్ర -నందలూరు: జిల్లాలో ప్రసిద్ధి గాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా తొమ్మిదో రోజు అయిన శనివారం మధ్యాహ్నం శ్రీదేవి ,భూదేవి సమేత శ్రీ సౌమ్యనాథ స్వామి రథోత్సవం అత్యంత కన్నుల పండువగా జరిగింది.అలంకరించారు. పాంచరాత్ర ఆగమ పండితులు రఘునందన్, పవన్ కుమార్, మనోజ్ కుమార్, సునీల్ కుమార్, సాయి స్వామి ల మంత్రోచ్ఛరణ నడుమ భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ముందుకు సాగనంపారు. భక్తులు ముందుండి రథాన్ని ముందుకు నడిపించారు. రథోత్సవానికి పెద్ద ఎత్తున హాజరైన భక్తులు గోవింద నామస్మరణలతో మాడవీధులు మారుమ్రోగాయి. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. రాజంపేట

రూరల్ సిఐ బివి రమణ,ఎస్సై మల్లికార్జున రెడ్డి ఆధ్వ ర్యంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పోలీసులతో భక్తులకు ఎలాంటి

2

శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలానికి పూర్వ వైభవం

తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు ప్రతిపాదనలు

ఎండోమెంట్ అధికారికి పోతుగుంట, తాళ్లపాక గ్రామస్తుల కృతజ్ఞతలు

విశాలాంధ్ర -రాజంపేట: తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన తొలి వాగ్గేయకారుడు,పద కవితా పితామహుడు తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలి తాళ్లపాక అభివృద్ధికి టీటీడీ నుంచి నిధులు మంజూరు చేసి ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దాలని ఈనెల 7వ తేదీన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు, తాళ్లపాక

2

ఫోక్సో కేసులో నిందితుడి అరెస్ట్: డిఎస్పీ

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోక్సో కేసులో నిందితుడిని శనివారం అరెస్టు చేసినట్లు డిఎస్పీ మురళీనాయక్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన శనివారం స్థానిక పోలీష్ స్టేషన్‌లో మీడియాకు వివరించారు. ఆ వివరాలిలావున్నాయి. ఈనెల 7వ తారీఖున చింతలమడుగుపల్లికి చెందిన అమ్మాయి తప్పిపోయింది. వజ్రాల గుట్టకు గొర్రెలను తోలుకొని వెళ్లి అమ్మాయి రాలేదని ఫిర్యాదు అందింది.. అమ్మాయి కనిపించుకో పోవడానికి కారణం మడక బాబు అని తల్లిదండ్రుల ఫిర్యాదుతో కేసు నమోదు చేశాం...ఒక వర్గానికి చెందిన 400 మంది మూకుమ్మడిగా విచారణ చేస్తున్న సమయంలో పోలీస్ స్టేషన్ కు వచ్చారు..పోలీస్ స్టేషన్ పై రాళ్లు వేసి మూకుమ్మడిగా దాడి చేశారు. మూడు సంవత్సరాల నుంచి మడక బాబు మైనర్ అమ్మాయి ఇంస్టాగ్రామ్ లో తరచూ మాట్లాడుకుంటూ ప్రేమించుకున్నారు. శారీరకంగా కూడా కలుసుకున్నారు..మడక బాబు ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తూ 35000 జీతం తీసుకునేవాడు ఆ డబ్బుల్లో కొంత అమ్మాయి కోసం ఖర్చు పెట్టేవాడు. అమ్మాయి తండ్రి సెల్ ఫోన్‌లో కూడా వారిద్దరూ చాలా సార్లు వీడియో కాల్స్ మాట్లాడుకున్నారు. అమ్మాయికి అబ్బాయికి

చనువైన పరిచయం ఉన్నట్లు వారి తల్లిదండ్రులకు తెలుసు..వారి తల్లిదండ్రులు కూడా పలుమార్లు వారిద్దరిని మందలించారు..మైనర్ అమ్మాయి మడక బాబును పెళ్లి చేసుకుంటానంటూ వారి తల్లిదండ్రులను అడిగింది. మా అబ్బాయితో మాట్లాడి చెబుతామని అమ్మా యికి నచ్చజెప్పి వారి తల్లిదండ్రులు పంపించారు ఈనెల ఏడవ తారీఖున మైనర్ అమ్మాయి మడక బాబుకు ఫోన్

2

చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీ..మోసాలే గ్యారెంటీ

- ఎన్నికల హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం..
- ప్రభుత్వ వైఫల్యాలను తెలియచెప్పేందుకే రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో...
- ప్రజల్లోకి కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగడదాం
- ప్రభుత్వ మెడలు వంచుదాం.. ఎన్నికల హామీలను అమలు చేయిద్దాం...
- పార్టీ శ్రేణులకు వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి
- భారీగా పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు,అభిమానులు..

విశాలాంధ్ర-గాలివీడు : చంద్రబాబు హామీలకు ష్యూరిటీ లేదని, మోసాలే గ్యారెంటీ అని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు. శనివారం గాలివీడులో మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గాలివీడు మండల స్థాయి రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశంలో మాజీ ఎంఎల్ఏ, హిందూపురం వైఎస్ఆర్ సిపి పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, జెడ్పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం, మాజీ ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి,మండల,గ్రామ నాయకులతో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. మండలంలోని వైఎస్ఆర్ సిపి కమిటీలు, అనుబంధ విభాగాలు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలకు ఈ కార్యక్రమంపై స్పష్టమైన దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకుండా ప్రజలను చంద్రబాబు నయవంచన చేస్తున్నారని మండిపడ్డారు. ఓట్లు వేయించుకుని అవసరం తీరాక హామీలను గాలికి వదిలేశారన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ఇవ్వడం లేదని, 50 ఏళ్లకే పింఛన్ ఇవ్వడం లేదని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయకుండా, ఉద్యోగాలు కల్పించకుండా, నిరుద్యోగ భృతి చెల్లింకుండా యువతను దగా చేశారన్నారు. చంద్రబాబు మొదటి సంతకం మెగా డీఎస్సీలో16 వేల టీచర్ పోస్టుల కోసం పెట్టారని, అదే జగన్ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే 1.40 లక్షల శాశ్విత ఉద్యోగాలను కల్పించారన్నారు. 18 ఏళ్లు నిండి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు నెలకు రూ.1500 ఇస్తామని ఏడాది దాటినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ పేదల కోసం పనిచేసి ప్రజల హృదయాలలో శాస్వితంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి "రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో" పేరిట ఒక వినూత్న ప్రచార కార్యక్రమాన్ని ప్రకటించారన్నారు. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం 2024 ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు, సూపర్ సిక్స్ పథకాల అమలు విఫలమైందని ప్రజలకు తెలియజేయడమే ఈ కార్యక్రమ లక్ష్యమన్నారు. కూటమి ప్రభుత్వ పద్నాలుగు నెలల పాలనలో ప్రజలకు జరుగుతున్న నష్టాన్ని, మోసాన్ని వివరించాలన్నారు. మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ శ్రీకారం చుట్టిన బాబు ష్యూరిటీ- మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గ్రామ నాయకులు, కార్యకర్తలతో కలిసి మండల నాయకులు ప్రచారం చేయాలన్నారు. చంద్రబాబు మేనిఫెస్టోను ప్రజలకు గుర్తుచేస్తూ ఈ బృహత్తర కార్యక్రమం పై గ్రామాలలో సమావేశాలు నిర్వహించి కార్యక్రమాన్ని అందరికీ తెలియజేయాలన్నారు.గ్రామ గ్రామానికి వెళ్లి అక్కడి స్థానిక నాయకులు, కార్యకర్తలు కలిసి ప్రచారం చేయాలని,ఆ గ్రామం లో రచ్చబండ ఏర్పాటు చేసి కూటమి పాలన వైఫల్యాలను వివరించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని పూర్తి క్రమశిక్షణతో నిర్వహించి గాలివీడు మండలాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. ప్రజలకు చేరువయ్యేందుకు క్యుఆర్ కోడ్ స్కాన్ విధానాన్ని ఉపయోగించాలని, కోడ్‌ను స్కాన్ చేసి, ఒక బటన్ నొక్కితే చంద్రబాబు నాయుడు మేనిఫెస్టో వివరాలు, మరో బటన్ నొక్కితే కూటమి వాగ్దానాలు నెరవేరకపోవడం వల్ల ఒక్కో కుటుంబం ఎంత నష్టపోయిందో లెక్కలు, వివరాలు చూపిస్తాయని శ్రీకాంత్ రెడ్డి వివరించారు.

జగన్ 2.0 మోడ్‌లో కార్యకర్తలు, నాయకులకు పెద్దపీట...

జగన్ 2.0 మోడ్ లో కార్యకర్తలకు, నాయకులకు

2

సమగ్రాభివృద్ధికై రాజీలేని పోరాటం : సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

(మొదటి పేజీ తరువాయి)
ప్రసాద్, మైదుకూరు ఏఐ ఎస్ఎఫ్ నాయకులు బివి.బాలాజీ, మహిళా సమైక్య నాయకులు పివి. రవణమ్మ, బీవీ.సుబ్బమ్మ, సాలమ్మ, సిపిఐ నాయకులు, కార్యకర్తలు నిజాం, ప్రకాశం, లక్ష్మయ్య, సుబ్బిరెడ్డి, ఓబులేసు, సుజాత, లక్ష్మీదేవి, గంగా, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో కన్నుల పండువగా రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి)

అవాంఛనీయ సంఘటనల కు తావు ఇవ్వకుండా పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు. రథోత్సవానికి వచ్చిన భక్తులకు రీజెన్సీ నలంద విద్యా సంస్థల అధినేత జి ఎన్ నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యనాథ సేవ ట్రస్ట్ అధ్యక్షులు ఎద్దుల సుబ్బరాయుడు, కోశాధికారి చక్రాల రామసుబ్బన్న, ఎద్దుల విజయసాగర్, రీజెన్సీ నలంద స్కూల్ వైస్ ప్రిన్సిపల్ దశరధరామయ్య, ప్రిన్సిపల్ సుబ్బరాయుడు, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

అశ్వ వాహనంపై శ్రీ సౌమ్యనాథ స్వామి

జిల్లాలో ప్రసిద్ధిగాంచిన చారిత్రాత్మక నందలూరు శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి అశ్వవాహనంపై సౌమ్యనాథ స్వామి పురవీధులలో విహరించారు. భక్తులు కాయ, కర్పూరం సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరిండెంట్ హనుమంతప్ప, ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్, విజిలెన్స్ అధికారి శేషాచలం, భక్తులు పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం చక్రస్నానం, రాత్రి ధ్వజఅవరోహణం తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఆలయ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ తెలిపారు.

ఫోక్సో కేసులో నిందితుడి అరెస్ట్: డిఎస్పీ

(మొదటి పేజీ తరువాయి)
చేసింది.. అబ్బా యికి ఫోన్ రాకుండా ఉంటే అబ్బాయి ఫ్రెండ్స్‌తో పార్టీ చేసుకోవాలని అనుకున్నాడు.వారిద్దరూ చనువుగా మాట్లాడుకుంటున్న సమయంలో గొర్లు పక్క పొలంలోకి వెళ్లి పంటను తింటున్నాయి. గోర్ల యజమాని అయినటువంటి అమ్మాయి తండ్రికి ఫోన్ చేస్తాడు. మీ అమ్మాయి కనిపించలేదు గొర్లు ఉన్నాయని చెబుతారు. అమ్మాయి తల్లిదండ్రులు గుట్టలో అరుస్తూ తిరుగుతూ ఉండడంతో అబ్బాయిని ఎక్కడ కొడతారో అని అబ్బాయిని పారిపోమని అమ్మాయి చెప్పింది.. అమ్మాయి ఆ రోజు రాత్రి వరకు కనిపించలేదు..రాత్రి 10 గంటల సమయంలో అమ్మాయిని గుర్తించి ఆమె ఆరోగ్యం రిత్య కడప కిమ్స్ ఆసుపత్రికి పంపడం జరిగింది. మైనర్ అమ్మాయి ఇచ్చిన స్టేట్మెంట్ ఆధారంగా ఫోక్సో కేసు నమోదు చేశాం. ముద్దాయి ఆచూకీ ఇవాళ తెలియడంతో చక్రాయపేట బస్టాండ్‌లో అరెస్టు చేశాం. వైద్య పరీక్షల అనంతరం రిమాండ్‌కు పంపిస్తామని ఆయన వెల్లడించారు. స్టేషన్ పై దాడిని కొదురు ప్రేరేపించడంతో జరిగినది గా భావిస్తున్నామన్నారు. ఒక గంట టైం ఇవ్వండి అమ్మాయిని పువ్వుల్లో పెట్టి ఇస్తామంటే వినకుండా స్టేషన్ పై దాడి చేశారన్నారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా ముద్దాయిలను గుర్తిస్తున్నామని, ఇప్పటికీ 11 మందిని అరెస్టు చేశామని ఆయన తెలిపారు. కోర్టు ఆర్డర్స్ ఉండడం వల్ల కోర్టు గైడెన్స్ ప్రకారం నడుచుకుంటామని వెల్లడించారు.

జింకా సుబ్రమణ్యంకు గౌరవ డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కేంద్ర ప్రభుత్వానికి చెందిన నీతి అయోగ్ సంస్థ గుర్తింపు పొందిన 'మనం ఫౌండేషన్' 9వ వార్శికోత్సవం సంధర్భంగా హైదరాబాద్‌లోని త్యాగరాజు గానసభలో ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన ప్రముఖ సాహిత్యవేత్త జింకా సుబ్రమణ్యంకు గౌరవ డాక్టరేట్, పద్మ ప్రతిభ జాతీయ పురస్కారాన్ని శుక్రవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి శ్రీరామమూర్తి, గ్రంధాలయ అధికారి మారేళ్ల శ్రీనివాసరావు, రైల్వే డివిజనల్ డీఎస్పీ సుబ్బారావు, పత్రికా సంపాదకుడు జాబిలి చాంద్‌బాష, ముఖ్య అతిధులుగా వంశీ రామరాజు, దైవజ్ఞశర్మ, కవి రఘువీర ప్రతాప్, మనం ఫౌండేషన్ చైర్మెన్ చక్రవర్తి, కవులు, సంగీత గాయకులు, సంఘ సేవకులు పెద్దఎత్తన పాల్గొన్నారు.

చంద్రబాబు హామీలకు లేదు ష్యూరిటీ..మోసాలే గ్యారెంటీ

(మొదటి పేజీ తరువాయి)
పెద్దపీట వేయడం జరుగుతుందని శ్రీకాంత్ రెడ్డి స్పష్టం చేశారు. తనను ఆదరిస్తున్న కార్యకర్తలు, నాయకులు మేలుకు జీవితాంతం ఋణపడి వుంటానని,వారి కష్ట నష్టాలలో పాలు పంచుకుంటానన్నారు. వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు, నాయకులకు ఏ ఇబ్బంది జరిగినా తోడుగా నిలుస్తానన్నారు. ఏ గ్రామమంలోనైనా మన పార్టీ వారు ఇబ్బందిపడితే మనమందరం ఏకమవుదామన్నారు. మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి,జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాలసుబ్రమణ్యం తదితర నాయకులుమూ కార్యకర్తలకు తోడుగా వుంటామన్నారు. రాబోయే ఎన్నికలలో ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలి. రాబోయే ఏ ఎన్నికలలో నైనా ప్రతి చోటా వైఎస్ఆర్ సిపి జెండా రెపరేపలాడాలన్నారు. పార్టీని బలోపేతం చేసుకుందామన్నారు.

చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు మోసపు పాలన : మాజీ ఎంఎల్ఏ రమేష్ కుమార్ రెడ్డి

చంద్రబాబుది సూపర్ సిక్స్ పాలన కాదు...మోసపు పాలన అని మాజీ ఎంఎల్ఏ, హిందూపురం పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి ధ్వజమెత్తారు. ఎన్నికలలో చెప్పిన ఏ హామీని ఏడాది దాటినా అమలు చేయలేదన్నారు.తల్లికి వందనం కూడా వైఎస్ఆర్ సిపి పోరాటాలతోనే,నిరసనలతోనే చంద్రబాబు అమలు చేశారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేదంటూనే యోగా కార్యక్రమానికి రూ 300 కోట్లు, రూ 250 కోట్లతో హెలికాప్టర్ కొన్నారని ఆయన దుయ్యబట్టారు. మంత్రి నారాలోకేశ్ అవినీతి పెరిగిపోతోందని, చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు అవుతాయన్నారు.

అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలి జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం

రాజధాని అమరావతి నిర్మాణంపై ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని జెడ్‌పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం డిమాండ్ చేశారు.చంద్రబాబు ప్రజలందరినీ మోసం చేస్తున్నారన్నారు. మాతండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు గతంలో రాయచోటి మార్కెట్ యార్డ్‌లో జరిగిన సమావేశంలో చంద్రబాబు సమక్షంలోనే వైఎస్ఆర్ కుటుంబంతో తమకు సన్నిహిత సంబంధం ఉంది.. వాళ్ళను ఎప్పుడూ విమర్శించనని చెప్పారని ఆయన గుర్తుచేశారు. ఎన్నికల సమయంలో చంద్రబాబు సంపద సృష్టిస్తారని చెప్పారని, అది ప్రజల కోసం కాదు..వారి కుటుంబ సభ్యుల కోసం సంపద సృష్టించుకుంటున్నారన్నారు.కూటమి నేతలు ప్రజల నుంచి సొమ్మును దోచుకుంటుండడం వల్లే ప్రభుత్వానికి తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు.

హోరెత్తిన జై జగన్ నినాదాలు..

సమావేశం ప్రారంభం నుంచి ముగిసేంతవరకూ జై జగన్ నినాదాలతో సభ హెూరెత్తింది. గాలివీడు మండలంలో రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో సమీక్షా సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టోను విజయవంతం చేస్తామని స్పష్టం చేశారు.

రాజకీయ చైతన్య మహాసభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: 15వ తేదిన మంగళవారం నాడు రాయచోటి పట్టణం నందు హెచ్ఏఎం(హిందుస్థాన్ అవాం మోర్చా) సెక్యులర్ పార్టీ బహుజనుల రాజకీయ చైతన్య మహాసభ విజయవంతం చేయాలని మహిళా నాయకురాలు రాజేశ్వరిలు తెలిపారు. శనివారం పట్టణంలోని ఎమ్మార్పీఎస్(సుధాకర్) కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిధిగా జితన్ రామ్ మంజి యూనియన్ మినిష్టర్ ఆఫ్ ఎం.ఎస్.ఎం.ఈ మరియు రాష్ట్ర అధ్యక్షులు సువర్ణ రాజు, నేషనల్ ప్రెసిడెంట్ సంతోష్ సుమన్‌లు హాజరౌతారని తెలిపారు. ఈ సభలో ఎమ్మార్పీఎస్ నాయకుడు సుధాకర్ హెచ్ఏఎం పార్టీలో చేరుతారని కావున ప్రతి ఒక్క మహిళ, ప్రజలు ప్రొద్దుటూరు నుండి పెద్దఎత్తున పాల్గొని

విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు లక్ష్మి, కొత్తూరు కవితిలు పాల్గొన్నారు.

శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల జన్మస్థలానికి పూర్వ వైభవం

(మొదటి పేజీ తరువాయి)
మాజీ సర్పంచ్ ఉద్దండం బ్రహ్మయ్య కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం పాలకమండలి సభ్యులు భాను ప్రకాశ్ రెడ్డి తో కలిసి టీటీడీ ఈవో జే శ్యామల రావుకు 20 అంశాలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడంతో తిరుమల తిరుపతి దేవస్థానముల ఈవో శ్యామల రావు స్పందించారు. దీంతో అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాకకు మహర్దశ పట్టనుంది. వారం రోజులు తిరగకసరికే అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామానికి టిటిడి ఆర్ అండ్ బి ఎస్ ఈ మనోహర్ ఇతర అధికారులను పంపించి తాళ్లపాకలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు తయారు చేసి తమకు వెంటనే నివేదికను అందజేయాలని ఆదేశించారు. ఈ మేరకు టీటీడీ ఆర్ అండ్ బి ఎస్ఈ మనోహర్ అన్నమయ్య జిల్లా నీటి పారుదల శాఖ ఎస్ఈ, పంచాయతీ రాజు ఎస్ఈ వెంకట్రామయ్య ,ఈఈ నాయకులతో కలిసి శనివారం హుటా హుటిన తాళ్లపాక గ్రామాన్ని సందర్శించి తాళ్లపాక ముఖ ద్వారం నుంచి తాళ్లపాక గ్రామం వరకు రోడ్డును విస్తరించేందుకు కొలతలు మేరకు రహదారి మధ్యలో డివైడర్ వేసి ఒక్కోపక్క ఏడు మీటర్లు చొప్పున రోడ్డును విస్తరించేందుకు ఎస్టిమేట్లు వేశారు. రోడ్డుకు ఇరువైపులా అన్నమయ్య నడియాడిన ప్రాంతంలో చలామణి అయిన పేరెన్నిక గల కవుల విగ్రహాలను ఏర్పాటు చేసేందుకు తాళ్లపాక మాజీ సర్పంచ్ కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం, తాళ్లపాక గ్రామస్తుడు జవ్వాజి అదృష్టదీపుడు, బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడులతో చర్చించి కొంతమంది కవుల పేర్లను నమోదు చేసుకున్నారు. అనంతరం తాళ్లపాక మొదటి చెరువులో శివలింగాన్ని అన్నమయ్య పద కవితలు రాస్తున్నట్లుగా విగ్రహాలనుఏర్పాటు చేసి ట్యాంక్ బండ్ మాదిరిగా తీర్చిదిద్దేందుకు చెరువును సందర్శించి ఎస్టిమేట్లు తయారు చేశారు. చివరగా అన్నమయ్య ధ్యాన మందిరానికి చేరుకుని ధ్యాన మందిరము ,నూతన కళ్యాణ వేదికను

పరిశీలించారు ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యం రాత్రి శివ కేశవుల కళ్యాణం ఎక్కడ జరిగిందని కళ్యాణ మహోత్సవానికి వేలాదిమంది భక్తులు వస్తున్నారని ఈ కళ్యాణ వేదిక ఎంత మాత్రం సరిపోలేదని అధికారులకు సూచించడంతో స్పందించిన టిటిడి డిఅధికారులు ఈ రెండింటిని వెనకవైపుకు విస్తరింప చేసేందుకు ఎస్టిమేట్లు వేశారు. వాస్తుకు విరుద్ధంగా నిర్మించిన మరుగుదొడ్లను తొలగించి వాటిని వేరొక ప్రదేశంలో నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతు గుంట రమేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు తాళ్లపాక మాజీ సర్పంచ్ కుమారుడు ఉద్దండం సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ తాము వినతి పత్రాన్ని అందజేసిన వెంటనే మొదటగా స్పందించిన ఈవో శ్యామల రావుకు, తమకు సహాయ సహకారాలు అందించిన టిటిడి పాలకమండలి సభ్యులుకు భాను ప్రకాష్ రెడ్డికి తాళ్లపాక గ్రామస్తులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాళ్లపాక గ్రామస్తులు జవ్వాజి మోహన్ రావు, సుదర్శన్, ఆలయ ఇన్స్పెక్టర్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుడిపాడు రస్తా పునరుద్ధరణకు పరిశీలన

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక నాలుగు రోడ్ల కూడలి నుండి సాయిబాబా మందిరం మీదుగా ఎర్రగుడిపాడుకు వెళ్లే రస్తాలో చాలా ఏళ్ల క్రితం అప్పటి టెక్స్కో సిమెంటు పరిశ్రమ యాజమాన్యం (ఇప్పటి జువారి) పరిశ్రమ ఉత్పత్తుల సౌకర్యార్థం రైల్వే లైను ఏర్పాటు చేసుకుంది. దీంతో రస్తాకు అడ్డుకట్ట ఏర్పడింది. రైల్వే లైను పైభాగాన తూర్పు వైపు ఎర్రగుంట్లకు చెందిన రైతుల వ్యవసాయ పొలాలు ఉన్నాయి. వాటికి ఈ రస్తా అధికారికంగా ఉండేది. జువారి రైల్వే లైను ఏర్పాటు కారణంగా సదరు రైతులు అష్ట కష్టాలు పడుతూ తమ పొలాలకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో పలువురు రైతులు ఇటీవల స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లారు. రైల్వే కట్ట పై భాగాన రోడ్డు ఏర్పాటు చేయడం, రైల్వే లైను కింది భాగంలో రస్తా పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని రైతులు ఎమ్మెల్యే ఆదిని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శనివారం మండల ఎన్డీఏ కూటమి పర్యవేక్షకులు తప్పెట్ల మధుసూదన్ రెడ్డిని అక్కడికి పరిశీలనకు పంపారు. మధు స్వయంగా ఎర్రగుడిపాడు రస్తాలోని జువారి రైల్వే కట్ట వద్దకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భముగా తప్పెట్ల రైతులతో చర్చించారు. వాస్తవ పరిస్థితిని ఎమ్మెల్యేకు వివరిస్తానని మధు రైతులకు హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే చర్చించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తప్పెట్ల రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి శ్రేణులు మేకల రాజశేఖర్ రెడ్డి, కత్తి ప్రతాప్ రెడ్డి, సామాజికవేత్త కొత్తపు రామ మోహన్ రెడ్డి తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అన్ని దానాల కెల్లా అన్నదానం చాలా గొప్పది ఆకలితో ఉన్న అభాగ్యులకు అన్నదానం చేయడం నిజంగా దేవుడు ఇచ్చిన వరంగా భావిస్తూ మానవత్వంతో పోరుమామిళ్ల మండలం, ఎంపీ యుపి ఎస్ స్కూల్, ఎస్.వెంకట్రామా పురంలో ఎస్ ఏ (ఇంగ్లీష్) గా పని చేస్తున్న ఎం. ఏ సీతారామయ్య కడపలోని జిల్లా పరిషత్ హాల్ పక్కన ఉన్న పట్టణ నిరాశ్రయ గృహంలో ఉన్న వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ నిరాశ్రయులకు ఆకలి తీర్చడానికి ప్రతి ఒక్కరు ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పదిమంది ఆకలి తీర్చిన ఆనందం మనకు కలుగుతుందన్నారు. అందరూ బాగుండాలని ఉద్దేశంతో ఆకలితో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తినీ ఆదుకోవడం, అన్నం పెట్టడం కనీస బాధ్యతగా భావించాలన్నారు .ఈ కార్యక్రమంలో ఎస్టీఏఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, పట్టణ నిరాశ్రయ నిర్వాహకులు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

అద్వానీకి ఒక నీతి,నరేంద్ర మోడీకి మరో నీతినా?:డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి : బిజెపి నైతిక విలువలు ఉన్న పార్టీ అయితే,నరేంద్ర మోడీ నైతిక విలువలు ఉన్న నాయకుడు అయితే ఈ సంవత్సరం సెప్టెంబర్ 17 లోపల నరేంద్ర మోడీ ప్రధాని పదవి నుండి, క్రియాశీల రాజకీయాలనుండి తప్పుకోవాలని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి డిమాండ్ చేశారు.శనివారం వేంపల్లిలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ 75 ఏళ్ళు పై బడిన వారికి ఎవ్వరికీ టికెట్లు ఇవ్వడం లేదని 2019 లో అమిత్ షా చెప్పారు.రాజకీయ నాయకులు ఎవరైనా సరే 75 ఏళ్ళ రాగానే రిటైర్ మెంట్ తీసుకోవాలని చీఫ్ మోహన్ భగవత్ జులై 9 న నాగపూర్ లో అన్నారు.ఈ కారణం చేతనే బిజెపి అగ్ర నాయకులు అద్వానీ,మురళీ మనోహర్ జోషి,వెంకయ్య నాయుడు,జస్వంత్ సింగ్ లాంటి వారు క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు.2025 సెప్టెంబర్ 17 కు మోడీకి 75 ఏళ్లు నిండుతాయి.నైతిక విలువలకు ప్రాధాన్యత ఇచ్చేటట్లయితే సెప్టెంబర్ 17 లోపల నరేంద్ర మోడీ ప్రధాని పదవి నుండి, క్రియాశీల రాజకీయ నుండి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రపంచ కాగితం సంచి దినోత్సవం.

ప్లాస్టిక్ సంచుల వాడకం నిత్య కృత్యమయింది.దీని వలన భూమి,నీరు,గాలి కాలుష్యం అవుతున్నాయి. మానవ జాతి మనుగడకే ప్రమాదం వాటిల్లుతుందని తులసి రెడ్డి తెలిపారు. ఏప్రిల్ 1 నుండి 2 వ సిలిండర్ డబ్బులు ఖాతాలలో పడలేదని, ప్రభుత్వం దీనిపై దృష్టి సారించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఫీజ్ రీ ఇంబర్స్ మెంట్ కింద రూ 4200 కోట్లు,వసతి దీవెన కింద రూ. 2200 కోట్లు,వెరసి రూ.6400 కోట్లు బకాయిలు ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే చెల్లించాలనిడిమాండ్ చేశారు.

సప్త శనివార వ్రత పూజలు ప్రారంభం

విశాలాంధ్ర-పులివెందుల: సింహాద్రిపురం పంచాయతీ పరిధిలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం సప్త శనివార వ్రత పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు హరి ప్రసాద్శర్మ, జంగంపల్లి ఆంజనేయ స్వామి ఆలయ అర్చకులు పవన్కుమార్శర్మల ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. మరో ఐదు వారాల పాటు ఈ వ్రత పూజలు నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొని దైవానుగ్రహం పొందాలని వారు కోరారు.

విద్యుత్ సమస్యలకు ఈ నెంబర్లను సంప్రదించండి : ఏఈ రామలింగారెడ్డి

విశాలాంధ్ర- చెన్నూరు : మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించి క్రింద కనబరిచిన నెంబర్లను సంప్రదించి వారి సమస్యలు పరిష్కరించుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ రామలింగారెడ్డి పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించుటకు అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయుటకు, సమస్య వచ్చిన వెంటనే ఏ గ్రామ ప్రజలు ఆ గ్రామంలో పనిచేయుచున్న మేము తెలిపిన ఫోన్ నంబర్ల ప్రకారం సంప్రదించి సమస్యలను సులువుగా పరిష్కరించుకోవాలని కోరారు. మీ గ్రామాలలో పనిచేసిన లైన్మెన్ నెంబర్లని తెలియజేశారు. చెన్నూరు టౌన్, బుడ్డయ్యపల్లి గ్రామానికి సంబంధించి చెన్నూర్ సబ్ స్టేషన్ ఫోన్ నెంబర్. 9490615140 లేదా క్రింద తెలిపిన విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేయగలరు. ప్రేమ్కుమార్ లైన్మెన్ 9154788585, చైతన్యకుమార్ రెడ్డి 9154821780,మనోహర్ 7382451089,వేణు 7780223897,రవీంద్రారెడ్డి 9154788578 లు అలాగే కొండపేట, కనపర్తి, బలసింగాయపల్లి గ్రామాలకు సంబంధించి కనపర్తి సబ్ స్టేషన్ నెం బర్ కి 9490615141 చేయండి లేదా క్రింద తెలిపిన విద్యుత్ సిబ్బందికి చేయ గలరు. మల్లారెడ్డి లైన్మెన్ 9154788586,రవీంద్రారెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ 9154788578 నకు, రామనపల్లి, రాచిన్నాయపల్లి, ముండ్లపల్లి,చిన్న మాచుపల్లి గ్రామాలకు చెన్నూర్ సబ్స్టేషన్ 9490615140 లేదా క్రింద తెలిపిన విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేయగలరు. ఆది జేఎల్ఎం 8247500692, దొరబాబు లైన్మెన్ 9502545881, ఉప్పరపల్లి, నరసారెడ్డిపల్లి గ్రామాలకు సంబంధించి రామకృష్ణ 9154821782, కొక్కరాయపల్లి, శివా లపల్లి, గోపవరం నర్సారెడ్డి పల్లి గ్రామా లకు, ఉమా సునీల్ 9160157109, లేదా చెన్నూరు సబ్స్టేషన్ 9490615140 కు ఫోన్ చేయండి. శాటిలైట్ సిటీ, రుద్రభారతిపేట, శేషయ్యగారి పల్లెకు సంబంధించి శాటిలైట్ సిటీ సబ్ స్టేషన్ 9490612062 నకు గాని, వెంకట శివ జేఎల్ఎం 9014033563, సుధాకర్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ 9154788580నకు ఫోన్ చేయండి. అలంఖాన్ పల్లి, దండు, ఫ్రెండ్స్ కాలనీ మరియు పూలోన్ పల్లి గ్రామాలకు సంబంధించి శాటిలైట్ సిటీ సబ్ స్టేషన్ 9490612062 నకు గాని,రమణయ్య 9398753579, సుధాకర్ రెడ్డి లైన్ఇన్స్పెక్టర్ 9154788580 నకు ఫోన్ చేయండి.పాలెంపల్లి, రూకవారి పల్లి, బచ్చుంపల్లి గ్రామాలకు సంబంధించి సాయి పేట సబ్ స్టేషన్ నెంబర్ 9490615133 గాని లేదా ప్రవీణ్ 7032940836, దొరబాబు లైన్మెన్ 9502545881, సుధాకర్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ 9154788580 నకు తెలియచేయండి. ఓబులంపల్లి, వాటర్ గండి, గుర్రంపాడు మరియు నదిలోపల్లి గ్రామాలకు సంబంధించి పాతకడప సబ్ స్టేషన్ నెంబర్ 9490615143 కానీ , పృథ్వి 9494094519, సుధాకర్ రెడ్డి లైన్ ఇన్స్పెక్టర్ 9154788580 నకు, పైన తెలిపిన నంబర్లలో స్పందించనిచో వెంటనే 9440811925 చెన్నూరు ఏపీఎస్పీ డీసీఎల్ ఏఈకి ఫోన్ చేసి పరిష్కారం పొందగలరని తెలిపారు.

ఏకలవ్య లిటరరీ ఫౌండేషన్ జాతీయ సదస్సు విజయవంతం

విశాలాంధ్ర- పీలేరు : పీలేరు కేంద్రంగా పని చేస్తున్న ఏకలవ్య లిటరరీ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో "భాష, సాహిత్యం మరియు సాఫ్ట్ స్కిల్స్ లో రూపుదిద్దుకుంటున్న ఆచరణలు అనే అంశంపై ఒకరోజు జాతీయ సదస్సు జులై 12న వర్చువల్ మాధ్యమం ద్వారా విజయవంతంగా నిర్వహించబడింది. దేశం నలుమూలల నుండి 85 మంది అధ్యాపకులు, విద్యార్థులు, పరిశోధకులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. విజయబాబు, అసోసియేట్ ప్రొఫెసర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, రాయ్పూర్ సాహిత్య పరిణామాలపై విలువైన ప్రసంగం ఇచ్చారు. ప్లీనరీ స్పీకర్గా డా. దిలీప్ బరాద్, ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్, ఎంఎస్ యూనివర్సిటీ, గుజరాత్, భాషా నైపుణ్యాల ప్రాధాన్యతపై విశ్లేషణాత్మకంగా ఉపన్యాసం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి డా. కె. షాహీన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ కన్వీనర్గా వ్యవహరించారు. కో-కన్వీనర్ డా.పి.బషీర్ఖాన్ వ్యవహరించగా, కార్యక్రమ సమన్వయకర్తలుగా డా.అబితా,డా.సువర్ణలక్ష్మి, డా.ఎస్.కే.ఫాతిమా వ్యవహరించారు.

ఆరోగ్యశ్రీ పేరుతో ఘరానా మోసం.?

విశాలాంధ్ర - బద్వేలు : మున్సిపాలిటీ పరిధిలోని సంజీవిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ పేరుమీద అక్రమ దందా కొనసాగిస్తున్నట్లు బాధితులు వపోతున్నారు.చీకటివారిపల్లె చెందిన మాచుపల్లె చిన్న సుబ్బరాయుడు అనారోగ్య కారణంగా గత సోమవారం సంజీవిని వైద్యశాలలో డాక్టర్ సుమన్ ను సంప్రదించగా ఉదరం పై భాగంలో గడ్డ మాదిరిగా ఉందని దానిని ఆపరేషన్ చేసి తొలగించవలెనని తెలిపారు దానికి వారు మేము పేదవారము కూలి పనులు చేసుకుని జీవనం సాగించే మాకు అంత స్తోమత లేదని డాక్టర్కు తెలియజేయగా ఆరోగ్యశ్రీ పథకం ద్వారా మీకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తామని చెప్పడంతో వారు అంగీకరించి ఆపరేషన్కు అవసరమైన అన్ని టెస్టులను చేయించి టెస్టులకు అవసరమైన అమౌంట్ 15 వేల రూపాయలు చెల్లించి ఆరోగ్యశ్రీ అనుమతుల కోసం వేచియున్నారు గురువారం ఆరోగ్యశ్రీ అనుమతులు వచ్చి ఆపరేషన్ చేయమని పేషెంట్ బంధువుల కోరగా అమౌంట్ మంజూరు కోసం వారి తంబు వేయించుకొని ఆపరేషన్కు ఎక్కువ మొత్తం ఖర్చు అవుతుందని పరిస్థితి కొద్దిగా క్రిటికల్ గా ఉంటుంది అని 16000 మీరు చెల్లిస్తే ఆపరేషన్ చేస్తామని లేదు అంటే మీరు ఎక్కడైనా ఆపరేషన్ చేయించుకోగలరని తెలిపారని6,500 సర్దుబాటు చేసుకుని ఆపరేషన్ చేయమని కోరగాఇంకా 10,000 ఆపరేషన్ తరువాత అడ్జస్ట్ చేసుకుంటామంటేనే మీకు ఆపరేషన్ చేస్తాము లేకపోతే లేదని కరాకండిగా వైద్యులు తెలపగా దానికి వారు మాకు అంత స్తోమత లేదు అనడంతో అనుమతులు వచ్చిన ఆరోగ్యశ్రీని క్యాన్సిల్ చేసి మీరు ఎక్కడైనా వెళ్లి చేయించుకోవాలని తెలిపారు దానికి ఇక్కడ మేము అన్ని టెస్టులు చేయించుకున్నాం కదా టెస్ట్ కోసం 16,000 ఖర్చు పెట్టినాము ఒక వారం రోజులుగా ఆసుపత్రి చుట్టూ తిరిగి ఇప్పుడు కాదు అంటే మా పరిస్థితి ఏమిటని ఇప్పుడు మమ్మల్ని వేరే వైద్యశాలకు వెళ్ళమంటే ఎలా అని బాధితులు వాపోయారు.

ప్రజల నుండి వినతులు స్వీకరించిన భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కూటమి పాలనలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని నియోజకవర్గ టీడీపీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్ రెడ్డి అన్నారు. వివిధ సమస్యలపై శనివారం దేవగుడి వచ్చిన ప్రజలతో స్వయంగా భూపేష్ మాట్లాడారు. వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలుకరించిన భూపేష్ సమస్యలను ఆలకించారు. కొన్నింటికి తక్షణం పరిష్కారం చూపారు. అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.

శభాష్ పీలేరు పోలీసులు.. బాలికను తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర-పీలేరు: ఈనెల 6 న ఇంటి నుంచి వెళ్లిపోయిన మైనర్ బాలికను ఎట్టకేలకు పీలేరు పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా స్థానిక పీలేరు అర్బన్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ఐ లోకేష్ మాట్లాడుతూ పీలేరు పట్టణంలోని కోటపల్లికి చెందిన ఓ మైనర్ బాలిక ఈనెల 6న ఇంటి నుంచి వెళ్లిపోయింది. దీంతో తల్లిదండ్రుల ఫిర్యాదుతో జిల్లా ఎస్పీ ఆదేశాలతో పీలేరు అర్బన్ సిఐ యుగంధర్, ఎస్సై లోకేష్ల నేతృత్వంలో రెండు బృందాలుగా ఏర్పడి విస్తృతంగా గాలించారు దీంతో తిరుమల ఇంటెలిజెన్స్ రవీంద్ర బాలికను గుర్తించి పీలేరు పోలీసులకు సమాచారం ఇచ్చారు వెంటనే పీలేరు పోలీసులు అక్కడికి చేరుకొని సురక్షితంగా మైనర్ బాలికను పీలేరుకు తీసుకొచ్చి ఆ మైనర్ బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో జిల్లా ఎస్పీకీ పీలేరు పోలీసులకు తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ గుర్తింపు లేని సర్టిఫికెట్స్తో ప్రయోజనం ఏమిటీ?

విశాలాంధ్ర-వేంపల్లి: ఏదైనా ఉద్యోగం కు ప్రభుత్వ గుర్తింపు వున్న సర్టిఫికెట్ అవసరం అన్న సంగతి అందరికి తెలుసునని అయితే బాధ్యత వున్న వ్యక్తులు ప్రభుత్వ గుర్తింపు లేని పరీక్షలు నిర్వహించడం శోచనీయం అని బ్రాహ్మణ చైతన్య వేదిక నాయకులు రఘునాథరావు. ప్రసాదరావు లు పేర్కొన్నారు.రాష్ట్ర పురోహిత సమాఖ్య అధ్వర్యం లో కడప ఆదివారం నిర్వహిస్తున్న అర్చక పరీక్ష లు ఎంతవరకు గుర్తింపు అన్న విషయం అందరు ఆలోచించవలసిన అవసరం ఉందని అన్నారు. పీఠా ధిపతులు అంటే అందరికీ గౌరవం అని అయితే ప్రభుత్వ నిబంధనలు అందరు పాటించవలసిన అవసరం ఉందని అన్నారు.కడప లో నిర్వహిస్తున్న అర్చక పరీక్షలు కు ప్రభుత్వ గుర్తింపు వుందా లేదా అనేది అధికారులు తెలపాలని డిమాండ్ చేశారు.

అక్రమ నిర్మాణం ఆపాలి : కేపివి సుబ్బయ్య

విశాలాంధ్ర-రాయచోటి:అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో శ్రీ సాయి విద్యాసంస్థలకు చెందిన స్థలంపై అక్రమంగా నిర్మాణం పై ఉన్నతాధి కారులు రికార్డును పరిశీలించి న్యాయం చేయాలని శ్రీసాయి విద్యాసంస్థల కర స్పాండెంట్ కేపివి సుబ్బయ్య కోరారు. మా స్థలం డాక్యుమెంట్ నంబర్ 3916/ 2007, సర్వే నంబర్ 1/1 ప్రకారం స్పష్టమైన స్వంత స్థలం. అయినప్పటికీ, కొంత మంది వ్యక్తులు తప్పుడు డాక్యు మెంట్లు సృష్టించి, తమదిగా పేర్కొంటూ మా స్థలంలో బలవంతంగా అక్రమ నిర్మాణం చేపట్టారు. మా వద్ద అసలైన ఒరిజినల్ డాక్యుమెంట్లు ఉన్నప్పటికీ, కొంతమంది అక్రమంగా నిర్మాణానికి పాల్పడటం బాధాకరం. ఇది పూర్తి స్థాయిలో న్యాయ విరుద్ధం. జిల్లా కేంద్రం కాబట్టి కొందరు తమ ప్రాభవాన్ని ఉపయోగించుకుంటూ దౌర్జన్యానికి దిగుతున్నారని అన్నారు. ఈ ఘటనపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, వాస్తవాలను పరిశీలించి, బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కేపివి సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు.

అంతర్రాష్ట్ర నిందితుడి అరెస్ట్

విశాలాంధ్ర-రాయచోటి: వీరబల్లి మండలం ఒదివీడు క్రాస్ వద్ద అంతర్రాష్ట్ర ముద్దాయి రంగనాథంను అరెస్టు చేసి 102 గ్రాముల బంగారం, 75 వేల రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నట్లు అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ వెంకటాద్రి మాట్లాడుతూ తిరుపతి జిల్లా గూడూరు పట్టణానికి చెందిన రంగనాథంపై పొట్టి శ్రీరాములు, విశాఖపట్నం, ఎన్టీఆర్, కృష్ణ, రాజమహేంద్రవరం, గుంటూరు, తిరుపతి, ప్రకాశం, వేలూరు జిల్లాలలోని పోలీస్ స్టేషన్లో 54 కేసులు రంగనాథంపై ఉన్నట్లు ఆయన తెలిపారు. అలాగే అన్నమాయ జిల్లా వీరబల్లి, చిట్వేల్ రైల్వే కోడూరులలో దొంగతనం కేసులు నమోదు అయినట్లు తెలిపారు. నిందితున్ని కోర్టుకు హాజరపరచనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పి కృష్ణమోహన్, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

పిసిపిఎన్డిటి చట్టంపై సబ్ డిస్టిక్ లెవెల్ కమిటీ సమావేశం

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని బద్వేల్ స్థానిక ఎన్జీవో హోం నందు పి.సి.పిఎన్డట్ చట్టంపై సబ్ డిస్టిక్ లెవెల్ కమిటీ సమావేశము శనివారం ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి బద్వేల్ డాక్టర్ వి. మల్లేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉప వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి.మల్లేష్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్ట వ్యతిరేకము ప్రైవేట్, గవర్నమెంట్ ఆసుపత్రి నందు స్కానింగ్ సెంటర్ నందు ఆడ మగ అనే లింగ నిర్ధారణ చేసినట్లయితే చర్యలు తీసుకొనబడునని, అదే విధంగా లింగ నిర్ధారణ చెప్పినట్లయితే చెప్పిన డాక్టర్ కు జైలు శిక్ష జరిమానా విధించబడును అదేవిధంగా ప్రోత్సహించిన వారిని కూడా జరిమానా జైలు శిక్ష ఇవ్వడని పేర్కొనదమైనది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ ఆడ మగైనా ఇద్దరు సమానులే అని ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చది విద్దాం ఆడపిల్లను పుట్టనిద్దాం ఆడపిల్లను రక్షిద్దాం అనే నినాదంతో ఆడపిల్లలను మగ వారితో సమానంగా చూసి ఆడపిల్లల నిష్పత్తిని సమాజంలో పెంచవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వి. మల్లేష్ డాక్టర్ జి.రాజేష్ కుమార్ ఈ. మహేశ్వర్ రెడ్డి డాక్టర్ శరత్చంద్ర డాక్టర్ శ్రీనివాసులు డాక్టర్. వినయ్ కుమార్ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య హెల్త్ సూపర్వైజర్ శివరాం రెడ్డి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు

విశాలాంధ్ర - రామాపురం : అభివృద్ధికి సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబు నాయుడు అని టిడిపి మండల నాయకుడు గాలివీటి సురేందర్ రెడ్డి అన్నారు మండలంలోని చిట్లూరు హసనా పురం పంచాయతీ లలో 48,65 బూతు లెవెల్లో శనివారం చంద్రబాబు నాయుడు4.1 సూపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు అభివృద్ధి నియోజకవర్గ ఐటీడీపీ ఛాంపియన్ నాగభూషణ్ రెడ్డి పార్టీ యూనియన్ ఇంచార్జి ల ఆధ్వర్యంలో బూతు లెవల్ లోనే ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వృద్ధులకు వితంతువులకు ఒకే పర్యాయం 1000 రూపాయలు పెంచి 4000 తో దివ్యాంగులకు 6000 దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి 10000 పెన్షన్ ఇస్తున్న ప్రభుత్వం దేశంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే అన్నారు ఇందులో ఎంతమంది పిల్లలు చదువుతున్న అందరికీ తల్లికి వందనం 15000 ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వం రాష్ట్రంలోనే కూటమి ప్రభుత్వం అన్నారు గ్రామాలలో పార్టీలకతీతంగా ఇంటింటికి వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో అప్లోడ్ చేస్తూ కరపత్రాలు పంచారు ఈ కార్యక్రమంలో దేవదర్శన్ రెడ్డి జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు వెంకటరమణ ఐటిడిపి సభ్యుడు గణేష్ యూనిట్ ఇన్చార్జిలు ఓబులేసు బసిరెడ్డి రవి శంకర్ రెడ్డి గంగిరెడ్డి వెంకట్రామిరెడ్డి నరసింహారెడ్డి నర్సారెడ్డి వెంకటసుబ్బారెడ్డి టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో వ్యక్తి మృతి

విశాలాంధ్ర- రామాపురం: మండలం లోని శుద్ధ మల్లా పంచాయతీ ఎర్రంరెడ్డిగారిపల్లె వద్ద విద్యుత్ లైన్ ను సరి చేస్తుండగా ఒక కాంట్రాక్టర్ వద్ద కూలిగా పనిచేస్తున్న రాబిన్ బంద్ర (32)అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు రామాపురం పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఝార?ండ్ చెందిన రాబిన్ బంద్రా విద్యుత్ లైన్ కూలి పని చేయుటకు రామాపురం మండలంలోని నీలకంఠరావుపేట లక్కిరెడ్డిపల్లి విద్యుత్తు లైను మరమ్మతులు చేస్తూ ఉండగా విద్యుత్తు షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందారు సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని మృతిని శవ పరీక్షకై లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మృతదేహాన్ని ఉంచారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామాపురం పోలీసులు తెలిపారు.

విజయం రహస్యం అనే అంశంపై కార్యక్రమం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : ఆంధ్ర- కర్ణాటక సబ్ జోన్ అదనపు ఇన్ - ఛార్జ్ సీనియర్ రాజయోగిని గీత దీది ఆధ్వర్యంలో కడప ఓం శాంతి నగర్ సేవా కేంద్రం, ఓం నివాస్ భవనంలో బ్రహ్మకుమారీస్ వారు "విజయం రహస్యం" అనే అంశంపై ప్రత్యేకంగా శనివారం సాయంత్రం 6.00 గంటలకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విశాఖపట్నం నుండి విచ్చేసిన మోటివేషన్ స్పీకర్ రాజయోగిని బ్రహ్మకుమారి శివలీల అక్కయ్య మాట్లాడారు. ప్రతి ఒక్కరి జీవితంలో "విజయం" అనేది వేర్వేరు విషయాలను సూచిస్తుంది మరియు దానిని సాధించడానికి వివిధ మార్గాలు ఉండవచ్చు. సాధారణంగా విజయానికి సంబంధించిన కొన్ని విషయాలను వివరించారు. వాటిలో కొన్ని విషయాలు స్పష్టమైన లక్ష్యం ఉండాలి. నిరంతర కృషి చేయాలి. మీపై మీ సామర్థ్యంపై నమ్మకం ఉంచుకోవడం. సమయం పాలన చేయాలి. సానుకూల దృక్పథం కలిగి ఉండాలని వివరించారు. అనంతరం అందరిచేత రాజయోగ మెడిటేషన్ చేయించారు.

చికిత్స పొందుతూ వృద్ధ మహిళా మృతి

విశాలాంధ్ర - ముద్దనూరు : కడప-తాడిపత్రి హైవే రోడ్డులో ఉమ్మారెడ్డి పల్లె వద్ద శుక్రవారం గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో అదే గ్రామానికి చెందిన ఈర్ల దేవమ్మ(65) అను ఆమెకు గాయాలు కావడంతో మెరుగైన చికిత్స కొరకు కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందడంతో కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెడ్ కానిస్టేబుల్ రమేష్ తెలిపారు.

నేడు ప్రజా నాయకుడు పాలకొండ్రాయుడు సంస్మరణ సభ

విశాలాంధ్ర - సుండుపల్లె : మండల పరిధిలోని బైరాగి గుట్ట దగ్గర ఎంసీఆర్ కళ్యాణ మండపంలో ఆదివారం ఉద యం10 గం"కు బడుగు బలహీన మైనార్టీ వర్గాల ప్రజా నాయకుడు మాజీ ఎమ్మెల్యే, ఎంపీ.కీర్తిశేషులు స్వర్గీయ సుగవాసి పాలకొండ్రాయుడు సంస్మరణ సభను టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు ఆధ్వర్యంలో పార్టీలకతీతంగా మహా నాయకుడు సంస్మరణ సభను నిర్వహించినట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, సుగవాసి కుటుంబ అభిమానులు పార్టీలకు అతీతంగా హాజరు కావాలని పెద్దాయన సుగవాసి సంస్మరణ సభను విజయవంతం చేయాలని కోరారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి అభిషేకం పూజలు

విశాలాంధ్ర - సుండుపల్లె : మండలం ఆరోగ్యపురం ఎంజిఆర్ కాలనీలో వెలసిన ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శనివారం స్వామి వారికి అభిషేకం పూలాలంకరణ స్వామివారికి నైవేద్యం సమర్పించడం జరిగినది వచ్చిన భక్తులు కళ్యాణకట్ట దగ్గర తలనీలాలు సమర్పించుకు న్నారు. స్వామివారిని దర్శించుకుని ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు అందజేశామని అర్చక స్వామి అమ్మనాయక్ తెలిపారు.

కన్నుల పండువగా శ్రీనివాసుని కళ్యాణం

విశాలాంధ్ర-గాలివీడు: శ్రవణా నక్షత్రం సందర్భంగా ఏర్పాటు చేసిన శ్రీవేంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. మండల కేంద్రంలోని పెద్దూరు బ్రాహ్మణవీధిలో కొలువైవున్న శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణం రాత్రి 7 గంటల నుండి 9 గంటల వరకు కన్నుల పండుగ్గా సాగింది.ఈ కళ్యాణానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.భక్తుల గోవింద నామస్మరణలు,మంత్ర ఘోషణల మధ్య కళ్యాణ మహోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు రంగనాయకులు మంత్ర పఠనం,వ్యాఖ్యానం భక్తులను ఆకట్టుకుంది. కళ్యాణోత్సవంలో ఉత్సవ విగ్రహాలకు, స్వామి,అమ్మ మూల విరాట్టు విగ్రహాలకు ప్రత్యేకంగా అలంకరణలు చేశారు. వివాహ ఘట్టాలను, మాంగళ్య ధారణ వంటి ఘట్టాలను వివరిస్తూ, అద్యం తం ఆకట్టుకునే విధంగా కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణ ఘట్టాన్ని నేత్రపర్వంగా తిలకించిన భక్తులు భక్తి పారవశ్యంతో పులకించారు.కళ్యాణానికి వచ్చిన భక్తులకు అన్నప్రసాదాలను ఏర్పాటు చేశారు.

టిడిపి నేత నందగోపాల్ రెడ్డికు పదవి దక్కేనా ..?

నామినేటెడ్ పదవికై ఎదురుచూస్తున్న అభిమానులు

విశాలాంధ్ర -అట్లూరు: రాజకీయాల్లో ఎత్తు పల్లాలు సహనం, దానికి తోడు అదృష్టం కూడా కలిసి రావాలి, ఇంతసేపు పార్టీ అధినేత నియోజకవర్గం ఇంచార్జ్ సమన్వయకర్త యువ నాయకుడు రితిష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ లు ఏమి చెబుతారో అది చేయడమే.. వారి పని.. వారు పార్టీ నుంచి పదవులు ఆశించరు. కష్టేఫలి మాదిరిగా వ్యవహరిస్తారు. అలాంటి కోవకు చెందిన వ్యక్తి అట్లూరు మండలం కొండూరు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు బోవిల్ల. నందగోపాల్ రెడ్డి, నాడు అట్లూరు మండలం పార్టీ సీనియర్ నాయకులుగా పార్టీ కష్టకాలంలో మండల జడ్పిటిసి అభ్యర్థిగా నిలబడిన ఏకైక వ్యక్తిగా గడిచిన ఎన్నికల్లో కొండూరు గ్రామం ఎంపీటీసీ, కొండూరు సర్పంచ్ ఎన్నికలలో విజయంలో కీలక పాత్ర అలాగే అట్లూరు మండలంలోని 12 గ్రామపంచాయతీలో నాలుగు పర్యాయాలు ఎన్నికల సమయం సీనియర్ నేతగా ప్రాతినిధ్యం వహిస్తూ.. మిగతా రాజకీయ నేతల విజయంలో కీలక భూమిక పోషించారు. దివంగత నేత మాజీ మంత్రివర్యులు కురువృద్ధుడు వీరారెడ్డి ముఖ్య శిష్యుడిగా చివరి వరకు అడుగులు వేశారు. సుమారు మూడు దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నందగోపాల్ రెడ్డికి నామినేటెడ్ పదవుల్లో ఏది ఇచ్చినా చిన్నదే. నందగోపాల్ రెడ్డి రాజకీయ ప్రయాణం సుదీర్ఘంగా సాగుతోంది. తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా బద్వేల్ నియోజకవర్గం నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన దివంగత నేత మంత్రి వీరారెడ్డి అధిష్టానం ఖరారు చేయడంతో ఆయన విజయం కోసం నందగోపాల్ రెడ్డి చిన్న వయసులోనే తన రాజకీయ అనుభవంతో పార్టీ శ్రేణులు అందరినీ ఒకే తాటి మీదకు తీసుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఈ నేపథ్యంలో నందగోపాల్ రెడ్డి తో పాటు ఆయన తమ్ముడైన అమర్నాథ్ రెడ్డి కూడా నాటి దివంగత మంత్రి వీరారెడ్డి వీరి కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ విజయంలో తన వంతుగా కృషి చేయడంతో అందుకు ప్రతిఫలంగా అమర్నాథ్ రెడ్డి కు అనూహ్యంగా అట్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి లభించింది. నందగోపాల్ రెడ్డి ఆయన తమ్ముడైన అమర్నాథ్ రెడ్డిలు ఓ పక్క క్రియాశీల రాజకీయాలు కొనసాగిస్తున్నప్పటికీ మరో పక్క మండల సీనియర్ నాయకుడిగా నందగోపాల్ రెడ్డి ప్రాతినిధ్య వహిస్తూ.. అందరి దృష్టిలో ఆకర్షింపబడ్డారు. సహకార సంఘం ఎన్నికల్లో రెండు పర్యాయాలు చైర్మన్ రేస్‌లో ఆయన పోటీ పడినప్పటికీ నాటి రాజకీయ సమీకరణలో భాగంగా ఆయనకు చైర్మన్ పదవి తప్పిపోయింది. అయినప్పటికీ ఏమాత్రం నిరాశ చెందకుండా నమ్ముకున్న పార్టీని.. అధినేత ఆదేశాలు తూర్చ తప్పకుండా పాటిస్తూ.. రాజకీయాలలో తన పెద్దరికం నిలబెట్టుకుంటూ వస్తున్నారు. గత ఎన్నికల్లో బిజెపి పార్టీ ఒకసారి బొజ్జ రోషన్నకు బద్వేల్ ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇస్తే .. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఆ ఎన్నికల్లో కూడా నందగోపాల్ రెడ్డి సోదరులు క్రియాశీలింగా వ్యవహరించినప్పటికీ ఆ ఎన్నికల్లో బొజ్జ రోశన్న ఓటమి పాలయ్యారు. రాజకీయాలలో సుదీర్ఘ అనుభవం ఉన్న నందగోపాల్ రెడ్డి సోదరులు రాజకీయ షూటర్ గా పేరుగాంచారు. త్రికరణ శుద్ధిగా పనిచేసే నాయకత్వ లక్షణాలు కలిగిన నందగోపాల్ రెడ్డి కు రాష్ట్రస్థాయిలో పలు విడతలు గా ప్రకటించిన నామినేటెడ్ పదవుల్లో పదవి దక్కలేదు. తన రాజకీయ సుదీర్ఘ ప్రస్థానంలో పేద ప్రజల తరపు అనేక పోరాట ఉద్యమంలో ముందు వరుసలో ఉంటూ అగ్ర భాగాన నందగోపాల్ రెడ్డి నడిచాడు. అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు,బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితిష్ రెడ్డి ల పాదయాత్రలలో కూడా కీలక పాత్ర పోషించి పార్టీ కష్ట కాలంలో నిలబడిన బోవిల్ల. నందగోపాల్ రెడ్డి కుటుంబం అని చెప్పవచ్చు. అంత సుదీర్ఘ రాజకీయ అనుభవంతో పాటు పార్టీ నే నమ్ముకుని పని చేసిన నందుకుపాల్ రెడ్డి కు నామినేటెడ్ పదవుల్లో సుముచిత స్థానం కల్పించాలని, వివిధ ప్రజా సంఘాలతో పాటు ఆయన అభిమానులు కోరుతున్నారు. బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త ఇన్చార్జ్ యువ నాయకుడు రితీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నారా చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ, ఐటిశాఖ మంత్రి నారా లోకేష్ బాబులు పార్టీలో సుముచిత స్థానం కల్పిస్తామని నందగోపాల్ రెడ్డి కు ఇచ్చిన హామీ ఎంత మేర కు నిలబెట్టుకుంటారో చూడాలి మరి.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయం : ఇంటింటికి తెదేపానేతలు

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : మండలంలోని పరిధిలోనే మద్దిరెడ్డిపల్లె సోమి రెడ్డిపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎల్లటూరి సాంబశివారెడ్డి, పూజ శివ యాదవ్ గ్రామాలలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ భాగంగా సూపరి పాలన తొలి అడుగుల్లో భాగంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మైదుకూరు శాసనసభ్యులు ఆదేశాలతో గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వము యొక్క సంక్షేమ పథకాలు అమలుపై ప్రజలకు తెలియజేయాలని ఆయన ఆదేశాలతోనే గ్రామాలలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమాలపై కుటుంబాలకు తెలియజేయడం జరిగింది అందులో భాగంగానే వారు మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన హామీల భాగంగా సూపరి పాలన తొలి అడుగు కరపత్రాలు ద్వారా ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఒంటరి మహిళలు పింఛన్స్ అమలు విద్యార్థులకు తల్లికి వందనం వారి ఖాతాలో జమ చేయడం జరిగిందని ఒక్కొక్క పక్కా అని ప్రభుత్వం అమలు చేస్తూ వస్తుందని అర్హులైన ప్రతి కుటుంబాన్ని సంక్షేమ పథకం అందుతాయాన్ని అదేవిధంగా మైదుకూరు శాసనసభ్యులు అభివృద్ధి శ్రీకారం చుతున్నారని ప్రతి గ్రామం అభివృద్ధి వైపే దూసుకు వెళ్లాలని లక్ష్యంలో ఆయన ముందుకు వెళుతున్నారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, రమణ యాదవ్ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పార్టీ అభిమానులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

ఉమ్మడి కడప జిల్లా బిసి గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - నందలూరు : ఉమ్మడి కడప జిల్లాలో మహాత్మ జ్యోతి భాపులే ఆంధ్ర ప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ, విజయవాడ కింద పని చేయుచున్న బాలికల పాఠశాలలు అయిన నందలూరు, వనిపెంట, తొండూరు అట్ పులివెందుల మరియు బాలురు పాఠశాలలు అయిన కమలాపురం, జమ్మలమడుగు లలో మిగిలిన సీట్లకు ఆయా పాఠశాలల్లో ఈ నెల 16 వ తేదీన ప్రవేశ పరీక్ష నిర్వహించును. కావున క్రింద చూపిన కేటగిరీల వారు ఆయా పాఠశాలలో ఈ నెల 14 మరియు 15 వ తేదీలలో మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు వీలు ఉంటుంది. దరఖాస్తు చేసుకొనుటకు విద్యార్థి ముందు రెండు తరగతుల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, రేషన్ కార్డు జిరాక్స్ తీసుకువెళ్ళి దరఖాస్తు చేసుకోగలరు. కమలాపురం బాలురు నందు 5 వ తరగతిలో బీసీ ఎ, బి, సి, ఈ, ఎస్సి, ఎస్టీ, ఆర్ఫన్. 6 వ తరగతిలో బిసి ఎ,బి,డి. 7 వ తరగతిలో ఈబీసీ, 8 వ తరగతిలో బిసి ఎ, సి, డి, ఎస్.సి, 9 వ తరగతిలో బి సి ఎ, బి, ఎస్.సి కేటగిరీలలో ఖాళీలు కలవు. జమ్మలమడుగు బాలురు నందు 5 వ తరగతిలో బిసి ఎ, బి, సి, డి, ఈ, ఎస్సి, ఎస్టి, ఆర్ఫన్ లలో 6 వ తరగతిలో ఎస్సి, ఎస్టి, ఆర్ఫన్ లలో, 7 వ తరగతిలో బిసి ఎ, బి, ఈ, ఎస్టి, ఆర్ఫన్ లలో, 8 వ తరగతిలో బిసి ఎ, బి, ఎస్టి, ఆర్ఫన్ లలో 9 వ తరగతిలో బిసి ఎ, బి, ఈ కేటగిరీలో ఖాళీలు కలవు. నందలూరు బాలికలు నందు 5 వ తరగతిలో బిసి ఎ, బి, డి, 6 వ తరగతిలో బిసి ఎ, బి, 7 వ తరగతిలో బిసి బి, డి, ఎస్సి లలో, 8 వ తరగతిలో బిసి ఎ,బి,డి ఎస్టి కేటగిరీలో ఖాళీలు కలవు. తొండూరు అట్ పులివెందుల నందు 5 వ తరగతిలో బిసి ఎ , ఎస్సి, ఎస్టి లలో, 6 వ తరగతిలో బిసి డి , ఎస్సి, ఎస్టి లలో మాత్రమే ఖాళీలు కలవు. వనిపెంట నందు 5 వ తరగతిలో ఈబిసి,బిసి ఎ, బి, సి, డి, ఈ, ఎస్సి, ఎస్టి, ఆర్ఫన్ లలో 6 వ తరగతిలోఈబిసి,బిసి బి, ఈ, ఎస్సి, ఎస్టి లలో 7 వ తరగతిలో బిసి ఎ, బి, డి, ఎస్సి లలో 8 వ తరగతిలో బిసి డి లో 9 వ తరగతిలో బిసి ఎ,బి, డి, ఎస్టి లలో ఖాళీలు ఉన్నాయని అర్హులు ఆయా పాఠశాలల్లో దరఖాస్తు చేసుకోగలరు అని ఉమ్మడి జిల్లాల బి సి గురుకుల పాఠశాలలు ప్రిన్సిపాల్ నాగేశ్వరి ప్రకటనలో తెలిపారు.

త్వరలో మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పగడాల వరలక్ష్మి ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజకవర్గ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా పగడాల వరలక్ష్మి త్వరలో అట్టహాసంగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. వైస్ ఛైర్మెన్, డైరెక్టర్లు ఎంపిక పూర్తి అయింది ప్రమాణస్వీకారం చేయనున్నారు. రైతులకు అండగా నిలబడి మార్కెట్ కమిటిలో సత్ఫలితాలు సాధించనున్నారు.కమిటీ అబివృద్ధికి కృషి చేయనున్నారు. వరలక్ష్మి ప్రమాణస్వీరోత్సవానికి రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదేండ్ల మనోహర్ రానున్నారు. ప్రమాణస్వీకారోత్సం పెద్ద ఎత్తున నిర్వహించడానికి జనసేనపార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర,పిసిఎన్ బ్రదర్స్ పగడాల చంద్రశేఖర్ వెంకటేష్ జనసేనపార్టీ సైనికులు అందరూ సమన్వయంతో వ్యూహాత్మకంగా రంగం సిద్ధం చేశారు.వరలక్ష్మి ప్రమాణ స్వీకారం చరిత్రలో నిలిచిపోనున్నది.

డ్రైవర్లకు అవగాహన : సిఐ నరేష్ బాబు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక ప్రొద్దుటూరు రోడ్డు వై జంక్షన్ వద్ద శనివారం సిఐ నరేష్ బాబు ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేయడంతో పాటు రహదారి భద్రతా నియమాలు, డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో సీట్ బెల్ట్ ధరించడం, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు. డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని ఈ సందర్భంగా సిఐ వారికి సూచించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్టు నరేష్ బాబు వివరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నఎర్రంపల్లి కావేరి

విశాలాంధ్ర -బ్రహ్మంగారిమఠం : మండల పరిధిలోని పలుగురాళ్లపల్లి గ్రామం చెందిన హెూంగార్డు బ్రహ్మంగారిమఠంలో పనిచేస్తున్న గాబ్రెల్ కుమార్తె కావేరి ఇంటర్మీడియట్లో 90 శాతంకు పైగా మార్కులు సాధించడంతో కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం, క్యాష్ రివార్డును అందుకున్నారు. ఎస్పీ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకోవడంపై హెూంగార్డు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ప్రమాద బాధితులను సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించిన యువనేత రితేష్ రెడ్డి

విశాలాంధ్ర - బద్వేలు : బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి శనివారం ప్రయాణిస్తున్న మార్గమధ్యంలో సిద్ధమ్మ పేరంటాల దగ్గర రోడ్డు ప్రమాదం జరిగిన విషయాన్ని గమనించారు. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుల వద్దకు వెళ్లి అక్కడ వాహనాలు ఏమీ లేకపోవడంతో సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి ప్రమాద బాధితుల ప్రాణాలను కాపాడిన రితేష్ రెడ్డిని పలువురు అభినందించారు. ప్రమాదం విషయాన్ని ఫోన్ ద్వారా పోలీసులకు తెలియజేశారు.

ఈనెల 16న విద్యార్థులకు కౌన్సిలింగ్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : కడప, అన్నమయ్య జిల్లాలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతుల విద్యార్థులకు పాఠశాలలు చేరేందుకు అవకాశం కల్పించేందుకు ఈనెల 16న కౌన్సిలింగ్ సమావేశం ఉంటుందని గురుకుల పాఠశాల జిల్లా అధికారి ఆదేశాల మేరకు బ్రహ్మంగారిమఠం గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు అదేవిధంగా పదవ తరగతి మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ చదివింది విద్యార్థులు కౌన్సిలింగ్ కు తప్పనిసరి హాజరుకావాలని ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడం జరుగుతుందని విద్యార్థులు 16వ తేదీన హాజరుకావాలని వారు తెలిపారు.

యువకుడికి ఆర్థిక సహాయం అందించిన ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ పరిధిలోని 23వ వార్డుకు చెందిన షేక్ ఆరీఫ్ అనే యువకుడు అరుదైన ఎస్ఎల్ఈ వ్యాధితో బాధపడుతున్నాడు. సహాయం కోసం ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష కార్యాలయానికి వెళ్లి తన ఆనారోగ్య పరిస్థితిని వివరించి ఆర్థిక సహాయాన్ని కోరాడు. ఈ చికిత్సకు రూ.5లక్షలు ఖర్చు అవుతుందని తెలుసుకున్న ఇర్ఫాన్ బాష వెంటనే స్పందించి ఆరీఫ్‌కు తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మానవత్వ కోణంలో ప్రతి ఒక్కరూ ఆలోచన చేసి ఆరీఫ్‌ను ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఆరీఫ్ త్వరగా కోరుకుంటావులే అంటూ మనోధైర్యాన్ని ఇచ్చారు. ఆరీఫ్ త్వరగా కోలుకోవాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శని భగవానునికి తైలాభిషేకం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: : పట్టణశివారు ప్రాంతంలోని శనిభగవానుని ఆలయంలో శనివారం రోజును పురస్కరించుకుని శనిభగవానునికి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహా తైలాభిషేకం నిర్వహించారు. అనంతరం సప్తధాతు అభిషేకం, మహాకాళ శని మృత్యుంజయ హెూమము తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏలినాటి శని, వక్ర, కంటక, జన్మ, అష్టమి, అర్థాష్టమ శని దోషములు ఉన్న వారిచే ఆలయప్రధాన అర్చకులు సాలిగ్రామ శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు చేయించారు. స్వామివారి తైలాభిషేక కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆర్టీసీ బస్టాండు లో శరవేగంగా సిసి రోడ్డు నిర్మాణ పనులు

విశాలాంధ్ర-మదనపల్లె : మదనపల్లె ఏపీఎస్ఆర్టీసీ బస్ స్టేషన్ నందు సిమెంట్ కాంక్రీట్ రోడ్డు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని రెండవ డిపో మేనేజర్ అమరనాథ్ తెలిపారు. ఫ్లాట్ ఫామ్ లు, వాటి వెనుక ఉన్న పార్కింగ్ మూవింగ్ ఏరియా నందు సిమెంట్ కాంక్రీట్ ఫ్లోరింగును వేస్తున్నట్లు తెలిపారు. క్రమంగా బస్సుల రాకపోకలను నియంత్రిస్తూ దశల వారీగా బస్ స్టేషన్ ప్రాంగణం మొత్తం సిమెంట్ ఫ్లోరింగ్ వేయడం జరుగుతుందన్నారు. కాంక్రీంట్ పనులు జరుగుతున్న దృష్ట్యా కొన్ని సెక్టార్లలో తిరిగే బస్సులు తూర్పు మార్గం నుండి వచ్చి వెళ్లే విధంగాను, మరికొన్ని ప్రాంతాలకు వెళ్లే బస్సులు పశ్చిమ గేట్ నుండి వచ్చి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరుగిందన్నారు. బస్ స్టేషనులో తూర్పువైపున తిరుపతి, పీలేరు, నిమ్మనపల్లి, రామసముద్రం,వాల్మీకిపురం, కలకడ ప్రాంతాలకు వెళ్లు బస్సులు ఆగుతాయని, పడమర వైపున బెంగుళూరు, కడప, కదిరి, అనంతపురం,తంబళ్లపల్లి, బి.కొత్తకోట, గుర్రంకొండ, రామచోటి, గాలివీడు ప్రాంతాలకు వెళ్లుబస్సులు ఆగుతాయన్నారు. మదనపల్లె బస్ స్టేషనులో చేపట్టిన మరమ్మత్తు పనుల కారణంగా చేస్తున్న ప్రత్యామ్నాయ ఏర్పాట్లను ప్రయాణికులు గమనించి అర్టీసీ వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మరమ్మత్తు పనులు ఒక నెలలో పూర్తి అవుతాయని అప్పటి వరకు ప్రమాణికులు సహకరించాలని కోరారు.

మార్తల గురివిరెడ్డి ఆధ్వర్యంలో 124 బూత్‌లు పూర్తి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఇంటింటికి సుపరిపాలనలో భాగంగా తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రొద్దుటూరు నియోజికవర్గ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్తల గురివిరెడ్డి ఆధ్వర్యంలో 480ఇళ్లకు తిరిగి 124బూత్‌ను కంప్లీట్ పూర్తి చేశారు.

బుద్ధుని తల నరికిన సంఘ విద్రోహ శక్తులను కఠినంగా శిక్షించాలి

స్మగ్లర్లను వదిలేసి ప్రజా సంఘాలపై పోలీసు ప్రతాపం సిగ్గుచేటు - బుద్ధ సమాజ్ సభ్యులపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి డిమాండ్

విశాలాంధ్ర- మదనపల్లె : శాంతి ప్రదాత బుద్ధుని తల నరికిన సంఘ విద్రోహ శక్తులను వెంటనే పట్టుకొని కఠినంగా శిక్షించాలని మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి అన్నారు. శనివారం స్థానిక వైసిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో సైతం బుద్ధిని విగ్రహాన్ని బ్రాండ్ అంబాసిడర్ గా మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. శాంతి ప్రదాత అయిన బుద్ధున్ని తల నరికిన సంఘ విద్రోహ శక్తులను పోలీసులు వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. అలా కాకుండా బుద్ధిని తల నరికిన ఘటన పై సమగ్ర విచారణ చేసి దుండగులను పట్టుకోవాలని డిమాండ్ చేస్తూ శాంతి మార్గంలో నిరసన దీక్ష చేపట్టిన బుద్ధ సమాజ సభ్యులపై పోలీసులు అక్రమ కేసులు బనాయించడం విచారకరమన్నారు. ముఖ్యంగా జిల్లాలో స్మగ్లింగ్ తాండవం చేస్తుందని, ఇసుక మాఫియా, ఎర్రచందనం మాఫియా, గాంజయ్ మాఫియా తదితరులు సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసురుతున్నారన్నారు. వాటిని నియంత్రించాల్సిన పోలీసులు శాంతి మార్గంలో తమ న్యాయమైన డిమాండ్లు సాధన కోసం పోరాటాలు చేసే ప్రజాసంఘాలపై ఎదురుదాడి చేసి కౌంటర్ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. మాఫియాను వదిలేసి ప్రజల కోసం పోరాడే వారిపై కేసులు పెట్టడమేంటని ప్రశ్నించారు. ప్రాశ్చాత్య దేశాలలో పోలీసులు అంటే ఆపద్బాంధవులని, అదే మన దేశంలో పోలీసులు అంటే భయపడే పరిస్థితి నెలకొందన్నారు. ప్రశ్నించే వారిపై ఎదురుదాడి కేసులు పెట్టడం, న్యాయం కోసం పోరాడే వారిని అణగ తొక్కడమే పోలీసులు నైజం గా ఉంటోందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజల మానప్రాణాలకు రక్షణ కరువైందని, పోలీసులు అత్యుత్సాహం వల్ల రాజకీయ కార్యకర్తల వలే పనిచేస్తూ అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ప్రశ్నించిన వారి గొంతును నొక్కుతున్నారని విమర్శించారు. న్యాయం అడిగే వారిపై ఆంక్షలు విధిస్తూ, అక్రమ కేసులు బనాయిస్తుండడం ప్రజాస్వామ్యానికి తీరని పెట్టు అన్నారు. పోలీసులు వాస్తవాలను గ్రహించి న్యాయం వైపు నిలబడాలని, కష్టం వచ్చిన వారి సమస్య పరిష్కరించి ఆదుకోవాలని హితువు పలికారు. ఇప్పటికైనా బుద్ధినికొండ లో బుద్ధిని తల నరికిన వారిని పట్టుకుని, విచారణ చేయమని శాంతిదీక్ష చేపట్టిన వారిపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా బుద్ధుని కొండపై పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ ప్రసాద్, వైసీపి నాయకులు వెలుగుచంద్ర, కోటూరి ఈశ్వర్, బీసీ నాయకుడు రాజేంద్రనాయుడు, బాస్ నాయకులు ముత్యాల మోహన్, చాట్ల బయన్న, నీరుగట్టు రమణ తదితరులు పాల్గొన్నారు.

షమీం అస్లాంకు డాక్టరేట్

భారత్ వర్చువల్ యూనివర్సిటీ పర్ ఫీస్ అండ్ ఎడ్యుకేషన్ ప్రదానం

విశాలాంధ్ర- మదనపల్లె : సామాజిక సేవల విభాగంలో మదనపల్లె పట్టణానికి చెందిన మాజీ ఏపీఎండిసి చైర్ పర్సన్, వైసీపీ మహిళా నాయకురాలు షమీం అస్లాంకు భారత్ వర్చువల్ యూనివర్సిటీ పర్ ఫీస్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టరేట్ ప్రకటించింది. శనివారం కర్ణాటక రాజధాని బెంగళూరు నగరంలో ఏజే హెూటల్ నందు జరిగిన ఓ కార్యక్రమంలో ఆమె యూనివర్సిటీ ప్రముఖుల చేతుల మీదుగా డాక్టరేట్ అందుకున్నారు.దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో నిస్వార్ధమైన సేవలు అందించిన వారిని గుర్తించి భారత్ వర్చువల్ యూనివర్సిటీ డాక్టరేట్లను ప్రదానం చేయడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో షమీం అస్లాం అందిస్తున్న సామాజిక సేవలకుగాను డాక్టరేట్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ షమీం అస్లాం అటు రాజకీయాల్లోనూ, ఇటు సేవా కార్యక్రమాలలో విశేషమైన సేవలు అందిస్తున్నారన్నారు. విపత్కర పరిస్థితుల్లో ప్రజలకు నిస్వార్ధమైన సేవలు అందిస్తూ తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. ఆమె సేవలకు ప్రతిఫలంగా భారత్ వర్చువల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసి గౌరవించడం శుభసూచకమన్నారు. భవిష్యత్తులోను మరిన్ని సామాజిక కార్యక్రమాలు చేపట్టి మరెన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం డాక్టర్ షమీం అస్లాం మాట్లాడుతూ మనం చేసే పనిలో నిజాయితీ, ప్రయత్న లోపం లేకుంటే అవార్డులు వాటి అంతటవే వరిస్తాయన్నారు. భారత్ వర్చువల్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డుకు ఎంపిక కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

వైఎస్సార్ ఆర్కిటెక్చర్

యూనివర్సిటీ కార్యక్రమంలో ఇర్ఫాన్ బాష

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: కడప వైఎస్సార్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ విధ్యార్థుల పక్షాన ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి సీఓఏ అధికారులను విజయవాడలో కలిశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ షర్మిలతో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో సీఓఏ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేశారని ఇప్పుడు విధ్యార్ధులకు సర్టిఫికెట్లు రావడం లేదని వందలాది మంది విధ్యార్ధుల జీవితాలు ఆగమ్యగోచరంగా మారాయి అన్నారు. సీఓఏ అనుమతులు లేకుండా లైసెన్సులు రావడం లేదని, విధ్యార్ధులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఈ విధ్యార్ధుల కష్టాలు తాను ప్రత్యక్షంగా చూశానని ఆనాడు అనుమతులు లేకుండా యూనివర్సిటీ ప్రారంభించడం పెద్ద తప్పు అన్నారు. ఈ తప్పు సరిదిద్దాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని అన్నారు. రెండేళ్లుగా విధ్యార్ధులు పోరాటం చేస్తున్నా ఫలితం లేదని వెంటనే సీఏఓ అనుమతులు తీసుకొని విధ్యార్ధులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఢీల్లీ స్థాయిలో సీఓఏను కలుస్తాం అని హెచ్చరించారు. ఒక నెల గడువు ఇచ్చాం. అధికారులు సానుకూలంగా స్పందించారు. ఈ తప్పును సరిదిద్దుతాం అని హామీ ఇచ్చారు. నెల రోజుల్లో వైఎస్సార్ యూనివర్సిటీ విధ్యార్ధుల సమస్య పరిష్కారం కాకపోతే ఢిల్లీకి వెళ్తామని కాంగ్రెస్ పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం అన్నారు.

వెంకయ్య స్వామి ఆలయం వద్ద అక్షరాభిషేకం

విశాలాంధ్ర - మనుబోలు: మనుబోలు చెర్లోపల్లి రైల్వే గేట్ సమీపాన వెలసి ఉన్న శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి వారి దేవస్థానం వద్ద శనివారం సందర్భంగా స్వామివారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఇందులో భాగంగా మధ్యాహ్నం భారీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలగా గందల్ల కృష్ణయ్య ,అన్నపూర్ణమ్మ వ్యవహరించారు. అర్చకులు శ్రీనివాసులు పూజలు నిర్వహించి భక్తులందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.

సినిమా శక్తివంతమైన మాధ్యమం: ఎస్ఐ

విశాలాంధ్ర-కందుకూరు : వీడే మన వారసుడు సినిమా ఈనెల 18.వ తేదీ విడుదలవుతున్న సందర్భంగా సినీ ప్రమోషన్ కు సంబంధించిన ప్రత్యేక కార్యక్రమం శనివారం మధ్యాహ్నం కందుకూరు ఆదిత్య గ్రాండ్ ఫంక్షన్ హాల్లో సినీ నిర్మాత, దర్శకుడు, నటుడు ఉప్పు రమేష్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టౌన్ ఎస్ఐ. నాగరాజు మాట్లాడుతూ , సినిమాలు సందేశాత్మకంగా, సమాజ ములోని రుగ్మతలను రూ పుమాపే విధంగా ఉండాలన్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో సినిమా శక్తివంతమైన మాధ్యమం అని ఆయన అన్నారు. వీడే మన వారసుడు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలు తప్పక పొందుతుందని ఎస్సై తెలిపారు. కార్యక్రమంలో వీడే మన వారసుడు చిత్ర యూనిట్ బాధ్యులు పాల్గొన్నారు.

పేపర్ బ్యాగ్ డే అవేర్నెస్ ప్రోగ్రాం

విశాలాంధ్ర -కలువాయి : కలువాయి లో శనివారం రోజు 24వ ఆంధ్ర బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ డి కరంచంద్ ఆదేశాల మేరకు బివిఎన్ఆర్ జెడ్ పి పి హై స్కూల్ ప్లస్ అసోసియేట్ ఎన్సిసి ఆఫీసర్ జి పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో పేపర్ బ్యాగ్ డే అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించరు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే అనర్థాలను స్లోగన్ రూపంలో వివరించడం జరిగింది అనంతరం బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పాటు చేసి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి హానికరమని అవి ఎప్పటికీ శిథిలం అవ్వని పదార్థాలని అవి తీసుకున్న జంతు జీవరాసుల సైతం చనిపోతాయని భూమిలో సైతం అవి కలసిపోవని తెలియజేశారు. ప్లాస్టిక్ వస్తువులు రసాయనాలతో తయారు చేయడం వల్ల అవి వేడికి కరిగి మనం తీసుకునే ఆహార పదార్థాలతో పాటు శరీరంలోకి ప్రవేశిస్తాయని వాటి వల్ల వ్యాధులు సంభవిస్తాయని తెలిపారు. పేపర్ తో తయారు చేయబడిన మరియు జ్యూట్ సంచులను వాడినట్లయితే ఈ ప్లాస్టిక్ పదార్థాల కాలుష్యం నుంచి తప్పించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో 100 మంది ఎన్సీసీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం మెగా ర్యాలీ రూపంలో జరిగింది.

పేదల బతుకుల్లో టిడిపి సంక్షేమం వెలుగులు: మాదాల లక్ష్మీ నరసింహం

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: రాష్ట్రంలోని పేదల బతుకుల్లో కూటమి ప్రభుత్వం సంక్షేమం వెలుగులు నింపుతుందని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం(చిన్న) అన్నారు. కలవళ్ల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా సామాజిక భద్రతా పెన్షన్, ఉచిత గ్యాస్ సిలిండర్, తల్లికి వందనం వంటి ప్రజోపయోగ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పెద్దలు చంద్రబాబు గారికి, పవన్ కళ్యాణ్కి, లోకేష్కి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మోదేపల్లి నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు మోదేపల్లి నరసింహారావు, ఫీల్డ్ అసిస్టెంట్ మోదేపల్లి శ్రీనివాసులు, గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు మోదేపల్లి మధు, మోదేపల్లి వెంకట నరసింహం, మోదేపల్లి విష్ణు, మోదేపల్లి మాధవరావు తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో మోసగాళ్ల భరతం పడతాం

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం పేరుతో నకిలీ డాక్యుమెంట్లతో మోసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్,వేదాయపాలెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్కు వినతి పత్రాలు సమర్పించడం జరిగింది. పై కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కు రాధాకృష్ణ గౌడ్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలో ఎన్నో సంవత్సరాలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎంతో హుందాగా కొనుగోలు, అమ్మకాల్లో జరుపుకుంటూ ప్రాపర్టీలు అమ్మకందారులు కొనుగోలుదారులు మధ్యవర్తులు కలసి మెలసి మంచి సహృద్భావ, ప్రేమ పూర్వక వాతావరణంలో ఎంతో నమ్మకంతో, విలువలతో కూడిన వ్యాపారం జరుగుతూ ఉండేదని నేడు కొంతమంది మోసగాళ్లు, చీడపురుగులు, నయవంచకులు రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రవేశించి ప్రజలను నిట్ట నిలువునా మోసం చేస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ అక్రమ ధనార్జనే ధ్యేయంగా మూడు నకిలీ డాక్యుమెంట్లు, ఆరు దొంగ ప్లాట్లు అన్నట్లుగా దొంగ డాక్యుమెంట్లు సృష్టించితమవికాని ప్లాట్లను నకిలీ డాక్యుమెంట్లతో తమవి,తమవారివిగా సృష్టించి ప్లాట్లను చలామణిలో తెస్తూ కొంతమంది మాఫియాగా ఏర్పడి అమ్మ కాలుకు పాల్పడుతూ విచ్చలవిడిగా చలరేగిపోతున్నారని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం దృష్టికి ఇటీవల అలాంటి ఒక ముఠా సభ్యుడైన బోయిల్ల. కృష్ణారెడ్డి సన్నాఫ్ వెంకటేశ్వర్ రెడ్డి అను అతను చేస్తున్న మోసాలలో కొన్ని తమ దృష్టికి వచ్చాయని అందులో ఒకటి కందుకూరు శ్రీనివాసులు సన్నాఫ్ ఆదిశేషయ్య అను అతనికి దొంగ ప్లాట్లను విక్రయించి దొంగ డాక్యుమెంట్లతో ప్లాట్లను అమ్మ చూపారని, డబ్బులు కట్టించుకున్న తర్వాత ప్లాటును రిజిస్ట్రేషన్ చేయకుండా మొహం చాటేసి మోసం చేశారని ఇదేమని అడిగితే దౌర్జన్యం చేస్తూ చంపుతామని బెదిరిస్తున్నారని తేరా ఆ ప్లాటుకు సంబంధించిన వివరాలు సేకరించగా ఒరిజినల్ ఓనర్లు ఉన్నట్లు తమ విచారణలో తేలిందని వారు సైతం ఈ నకిలీ ముఠాపై కోర్టులో దావా వేసినట్లు తాము గుర్తించామని కావున పై విషయాలన్నీ కూడా సంబంధిత పోలీస్ అధికారులు దృష్టికి తీసుకెళ్లామని తద్వారా బాధితుడికి తగు న్యాయం చేయాలనికోరామని చెప్పారు. మును ముందు ఇంకా వీటిపై పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అవసరమైతే న్యాయపోరాటం చేస్తామని దోషులను కఠినంగా శిక్షించే వరకు పోరాడుతామని ఆయన చెప్పారు. పై కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కె. దినేష్ నాయుడు జిల్లా అధ్యక్షులు కే.శ్రీనివాసులుజిల్లా నాయకులు జే.అవినాష్, ఎం.రవిఇతరనాయకులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన: పాలేటి రవి

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: కూటమి ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యమని అయ్యవారిపల్లి గ్రామతెలుగుదేశం పార్టీ యువ నాయకులు పాలేటి రవి అన్నారు శుక్రవారం రాత్రివలేటివారిపాలెం మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాలతో సుపరిపాలన తొలి ఏడాది కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీ నరసింహం ఆధ్వర్యంలో ప్రజలకు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి సంవత్సరంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని కరపత్రాల రూపంలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువ నాయకులు పాలేటి రవి మాట్లాడుతూ గతంలో పంచాయితీలో ఏమైనా అభివృద్ధి జరిగిందంటే చంద్రబాబు నాయుడు హయాంలోనే జరిగిన అభివృద్ధి తప్ప మరే ప్రభుత్వం చేయలేదని అన్నాను. ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల గురించి ఆరా తీశారు. అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకంను కూటమి ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ పార్టీ అధ్యక్షులు మంచాల మల్లికార్జున, డీలర్ రవి, రామయ్య,హరిబాబు, ఫిల్డ్ అసిస్టెంట్ మంచాల మాలకొండరాయడు, నవీన్,భరత్ కుమార్,గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కోనేరులో జారిపడి యువకుని మృతి

విశాలాంధ్ర- బిట్రగుంట: బోగోలు మేజరు పంచాయితీ కుమ్మర వీధికి చెందిన చుక్కపల్లి పూర్ణచంద్ర(32) కొండ బిట్రగుంట శ్రీప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం కోనేరులో ప్రమాదవశాత్తు జారిపడి మృతిచెందినట్లు బిట్రగుంట ఎస్.ఐ నక్కప్రభాకర్ తెలిపాడు. దేవస్థానంలో శనివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతుండడంతో స్నేహితులతో కలిసి దైవదర్శనానికి వెళ్లిన పూర్ణచంద్ర మధ్యాహ్నం భోజనం అనంతరం నీళ్లు తాగేందుకు కోనేటిలో దిగి మాధవశాత్తు అసంపూర్తి నిర్మాణ దశలోఉన్న కోనేటి బురదలో కూరుకుపోయిమరణించాడు.మృతదేహాన్ని బయటకు తీసిన పోలీసులు పోస్టు మార్టం నిమిత్తం కావలి ఏరియా వైద్యశాలకు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

విద్యార్థిని చదువుకు చేయూతనందించిన ఇంటూరి

విశాలాంధ్ర- కందుకూరు : కందుకూరు మండలం ఓగూరు గ్రామానికి చెందిన పేద విద్యార్థిని షేక్ అర్షియాజ్కు చదువుకు 10,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు అందజేశారు..ఇటీవల జరిగిన 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థిని అర్షియాజ్, జిల్లా పరిషత్ హైస్కూల్లో 10వ తరగతిలో 600కి 577 మార్కులు సాధించి మండలంలో రెండవ స్థానం పొందింది. ఆమె ప్రతిభకు గుర్తింపు లభించి నూజివీడు త్రిబుల్ ఐటీలో ఉచిత సీటు లభించింది...కానీ కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండడంతో చదువును కొనసాగించలేని పరిస్థితిని గుర్తించిన ఎంబీఏ నాగూర్ బాబు, ఇస్లాం దూదేకుల కమిటీ (కువైట్-ఇండియా, రాజంపేట) వారి ద్వారా విద్యార్థి చదువు కొరకు 25,000/- ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి చేతుల మీదుగా కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విద్యార్థికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ పేద విద్యార్థి చదువుకు ఆర్థిక సాయం అందించిన ఇస్లాం దూదేకుల కమిటీ సభ్యులను అభినందించారు. విద్యార్థి అర్షియాజ్ చదువు కోసం ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు ఉంటాయని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. విద్యార్థిని అర్షియాజ్ మాట్లాడుతూ ఈ ఆర్థిక సహాయం తన ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతగానో ఉపయోగపడుతుందని, తనకు సహాయం చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి, ఇస్లాం దూదేకుల కమిటీ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎంబీఏ నాగూర్ బాబు, నరసింహారావు, రామకృష్ణ, జిల్లెలముడి మస్తాన్, ఖాదర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల హాస్టల్ను తనిఖీ చేసిన బీజేపీ మహిళా మోర్చా

విశాలాంధ్ర బ్యూరో- నెల్లూరు : ప్రభుత్వ మొమోరియల్ ప్రార్థమిక పాఠశాలలలొ చదువుకున్నే విద్యార్థుల కు అందిస్తున్న భోజనంను పరిశీలించారు. బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కరణం సుభాషిణి శనివారం నగరంలోని మద్రాస్ బస్టాండ్ సమీపంలో ఉన్న పొనకా కనకమ్మ మొమోరియల్ స్కూల్ హాస్టల్ను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనం ఎలా వుందని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలొ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిపైడి మాని సుజనా. శిరీష.నాగ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

న్యాయ వ్యవస్థలో పోలీసులు పాత్ర అత్యంత కీలకం-అదనపు ఎస్పీ

విశాలాంధ్ర-రాయచోటి: న్యాయ వ్యవస్థలో పోలీసులు పాత్ర అత్యంత కీలకమని అదనపు ఎస్పీ యం.వెంకటాద్రి పేర్కొన్నారు.జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాష్ట్ర డిజిపి హరిష్ కుమార్ గుప్తా, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు శనివారం జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) యం.వెంకటాద్రి కోర్టు కానిస్టేబుళ్ళు, కోర్టు హెడ్ కానిస్టేబుళ్లు, కోర్టు లైజనింగ్ ఆఫీసర్లు, జిల్లా లీగల్ లైజన్ యూనిట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. (డిఎల్ఎల్ యు) ఇందులో విచారణలోని కేసులు (పిటి కేసులు) బెయిల్ దరఖాస్తులు, అప్పీలు, కోర్టు ప్రక్రియలు, ప్రాసిక్యూషన్ కు సంబంధాలు ఉన్నాయి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ మిమ్మల్ని కలుసుకోవడం, మీతో మాట్లాడటం చాలా సంతోషంగా ఉంది. జిల్లాలో జరిగే అన్ని కోర్టులలోని కేసులు, వాటి వివరాలు సాయంత్రం లోపు జిల్లా పోలీసు కార్యాలయానికి చేరాలని, రోజులో సమన్లు, వారెంట్లు, ఎన్ని తీసుకున్నారని, వాటి పురోగతిపై వివరాలు అడిగారు. జడ్జిమెంట్ కాపీ వచ్చినప్పుడు వాటి అప్పీల్ కు వెళ్ళటకు కారణాలు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కోర్టు విధుల్లో సమయపాలన, క్రమశిక్షణ అత్యంత ముఖ్యమని అన్నారు. కోర్టు విధుల్లో పారదర్శకతను, సమర్థతను పెంచడానికి దోహదపడుతుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిఆర్బి ఇన్స్పెక్టర్ యం.తులసీరాం, డిస్టిక్ లీగల్ లైజన్ యూనిట్ ఇన్స్పెక్టర్ ఏ.ఆదినారాయణ రెడ్డి, ఎస్ఐ రవికుమార్, కోర్టు విధులు నిర్వహిస్తున్న పోలీసులు పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్ క్రాస్‌లో రక్తదాన శిబిరం విజయవంతం

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్‌లో కడప జిల్లా స్వచ్ఛంద సేవ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో, రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధి కల్పన అధికారి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కార్యదర్శి సురేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు సురేష్ కుమార్ మాట్లాడుతూ కడప జిల్లాలోని స్వచ్ఛంద సేవా సంస్థలు వారం రోజులు పాటు కడప జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. ప్రస్తుతం బ్లడ్ బ్యాంక్ నందు రక్త నిల్వలు చాలా తక్కువ ఆవశ్యకత ఉన్నాయని తెలిపారు. కావున 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆరోగ్యకరంగా ఉన్నవారు స్వచ్ఛందంగా రక్తదానం చేయుటకు ముందుకు రావాలన్నారు.. రక్తదానం చేయడం వల్ల పాత కణాలు పోయి కొత్త కణాలు రావడంతో ఎంతో ఆరోగ్యకరంగా ఉంటామని తెలియజేశారు. ఏ ప్రయోగశాల లోనూ తయారు అవ్వనిది రక్తం మాత్రమే అలాంటి రక్తాన్ని మనిషి మాత్రమే దానం చేయగలరని అన్నారు..రక్తదానం చేయడం ద్వారా ఎన్నో ఆరోగ్య లాభాలు ఉన్నాయని ఆ లాభాలను గురించి అవగాహన కలిగి రక్తదానం చేసేందుకు యువత నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మెడికల్ ఆఫీసర్ యశస్వి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ సుధాకర్, పప్పులేటి శివాంజనేయ, జూటూరు విజయ్ కుమార్, తారిఖ్, పట్టుపోగుల సుబ్బారావు, ఓబయ్య, గురు కిరణ్ తది తరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో చీరల వ్యాపారి మృతి

విశాలాంధ్ర-లింగాల: గుండె పోటుతో చీరల వ్యాపారి మృతి చెందిన సంఘటన లింగాల పంచాయతీ పరిధిలోని లోపట్నూ తల క్రాస్ వద్ద శనివారం చోటు చేసుకుంది.కొరకుటి శ్రీనివా సులు అనే వ్యక్తి లోపట్నూతల గ్రామంలో చీరల వ్యాపారం చేసుకుంటూ కొనసాగించేవాడు. వ్యాపారం కుదరకపోవడంతో వారు ధర్మవరం చేరారు. అనంత జిల్లా ధర్మవరంకు చెందిన శ్రీనివాసులు భార్య ధర్మవరం. అక్కడ ఆమె మగ్గం నేస్తూ అక్కడ జీవనం సాగిస్తూ ఉండేవారు.అతను తన తల్లిని చూసేందుకు శనివారం శ్రీనివాసులు (48) ధర్మవరం నుండి లింగాలకు వచ్చి లోపట్నూతల క్లాస్ వద్ద దిగాడు. లోపట్నూతల పోయేందుకు అక్కడ కూర్చొని ఉండగా అతనికి షుగర్ ఉండడంతో మధ్యాహ్నం సమయంలో 12 :15 నిమిషాల సమయంలో అతను ఒక్కసారిగా కుప్పకూలిపోయినట్టు తెలిపారు. సుగర్ తో పాటు హార్ట్ ఎటాక్ రావడంతో మృతి చెందాడు అని సమాచారం వారి బంధువులకు అతని భార్యకు సమాచారం తెలపగా శ్రీనివాసులు బాడీని తన సొంతవూరు లోపట్నూతలకు తీసుకువచ్చినట్లు బంధువులు తెలిపారు. అతని భార్య పిల్లలు ఉన్నట్టుండి ఇలా జరగడంతో కన్నీటిపర్వం చెందారు. మృతునికి భార్య కుమారుడు ఉన్నారు.

శ్రీరాముడు సీతమ్మలకు అభిషేకం

విశాలాంధ్ర- సుండుపల్లె : మండల పరిధిలోని ముడుంపాడు పంచాయతీ కందులవాండ్లపల్లెలో వెలసిన రామాలయంలో శనివారం శ్రీరాముడు సీతమ్మలకు అభిషేకాలను ప్రతేక పూజలు నిర్వహించినట్లు రమణ తెలిపారు. ఈ అభిషేకం పూజను గాజుల భాస్కర్ చేయించినట్లు తెలిపారు.

ఆగస్టు 15 నుండి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం :పీలేరు ఎమ్మెల్యే

విశాలాంధ్ర- పీలేరు: వచ్చేనెల 15 నుండి మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం కల్పించి తీపి కబురు అందించనుందని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమానికి ఆయన రాకతో పట్టణంలో ప్రజాప్రతినిధులు కూటమి శ్రేణులు నాయకులు కార్యకర్తలు మహిళలు పూలమాలలు, శాలువలు, హారతులతో ఘన స్వాగతం పలికారు.అయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆగస్టు 15 నుంచి రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించి మరో హామీ నెరవేర్చ నుందని అన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో "సుపరిపాలన తొలి అడుగు" కార్యక్రమంలో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలు, అందజేసిన సంక్షేమ పథకాలు,సాధించిన విజయాలు తెలియజేసి. త్వరలో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. డోర్ టు డోర్ తిరుగుతూ వారి ప్రాంతాల సమస్యల పట్ల దృష్టి సారించి అడిగి తెలుకున్నారు.వైసిపి పాలనలో ఆర్థికంగా నష్టపోయిన రాష్ట్రాన్ని చంద్రబాబు నాయుడు అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్నారని ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రజలకు వివరించారు.ఆర్టీసీ నల్లగుట్ట ప్రాంతంలో ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో స్థానిక సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆయన సూచనలు చేశారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిని సన్మానించిన మంత్రి మండపల్లి

విశాలాంధ్ర-సంబేపల్లె:ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికైన జయమ్మను రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో గురువందన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పనిచేస్తున్న కొంతమంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. అందులో భాగంగా శనివారం రాయచోటి సాయిశుభ కళ్యాణ మండపం నందు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్ సంబేపల్లె నందు ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న జయమ్మ ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు. మండల విద్యాశాఖ అధికారులు రమాదేవి, శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, స్కూల్ కమిటీ చైర్మన్ పవన్ కుమార్ రాజులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాల నుండి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపిక అవడం హర్షించదగ్గ విషయం అన్నారు.

ప్రజల చైతన్యం, విజ్ఞాన అభివృద్ధే జన విజ్ఞాన వేదిక లక్ష్యం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని యస్.వి. ఇంజనీరింగ్ కాలేజీలో జరిగిన జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మహా సభల సమావేశాన్ని జాతీయ పతాకం, జన విజ్ఞాన వేదిక పతాకాల ఆవిష్కరణతో, ఉద్యమ గీతాలాపనతో ప్రారంభించారు.ఈ కార్య క్రమంలో ఆంధ్ర, తెలంగాణా, కర్ణాటక రాష్ట్రాల నాయకులు పాల్గొ న్నారు. సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కడప పార్లమెంటు తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ సి.భూపేశ్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్నటువంటి మూఢనమ్మకాలకు సంబంధించి జన విజ్ఞాన వేదిక ప్రధానంగా పోరాడుతున్నదని,ముఖ్యంగా బాల బాలికల ఆరోగ్యం,విద్య తదితరాల కోసం కృషి చేస్తుందన్నారు. చభవిష్యత్తులో జన విజ్ఞాన వేదిక మరింతగా సమాజానికి చేయాలని అన్నారు.జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి సంబంధించి మరియు వారి విద్యకు సంబంధించి వేదిక ప్రధానంగా కృషి చేస్తున్నదని అన్నారు.మాజీ యం.యల్.సి.గేయానంద్ మాట్లాడుతు ప్రజలను చైతన్యవంతులను చేయడం, అన్ని రంగాల్లో సంతులిత అభివృద్ధిని సాధించే విధంగా ఉత్సాహపరచడంలో జె.వి.వి. తనవంతు పాత్ర పోషిస్తుందని అన్నారు.యోగి వేమన యూనివర్శిటీ రిజిస్ట్రార్ పి.పద్మజ మాట్లాడుతూ జనవిజ్ఞాన వేదిక భావి భారత పౌరులకు వారి విద్యకు సంబంధించి సమగ్ర వికాసానికి సంబంధించి తగిన కృషి చేస్తుందని అన్నారు.జె.వి.వి. రాష్ట్ర అధ్యక్షుడు సురేష్ కుమార్ సభకు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కడప మున్సిపల్ కార్పోరేషన్ అదనపు కమిషనర్ కె.రాకేష్ చంద్రం, జన చైతన్య సంఘంనేత టి.బ్రహ్మయ్య,రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపాల్ నాయక్, జాతీయ నాయకులు బి.విశ్వనాథ, కృష్ణాజీ,శ్రీనివాసులు,సనావుల్లా, మహమ్మద్ మియా, యస్.స్వరాజ్య లక్ష్మి,వెంకట రామిరెడ్డి, బసవన్న,చలపతి,వైద్యులు,జిల్లా నేతలు కె.సురేష్ బాబు,సుధాకర్, గౌరీ శంకర్, మహబూబ్ భాషా, ఎల్లేశ్వర రావు,నాగార్జున రెడ్డి,భాస్కర్ ప్రసంగించారు. సభలో ఏపీ,తెలంగాణా, కర్ణాటక జె.వి.వి.నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
అక్షరాక్షరం అభ్యుదయం
విలేకరులు కావలెను
విశాలాంధ్ర కడప, అన్నమయ్య జిల్లాలో దిగువ పేర్కొన్న మండలాలలో
పనిచేయుటకు విలేకరులు కావలెను.
ఇంటర్‌మీడియట్ చదివి, తెలుగు భాషా పరిజ్ఞానం కలిగిన వ్యక్తులు అర్హులు.
పనిచేయవలసిన మండలాలు :
కమలాపురం, జమ్మలమడుగు, ఒంటిమిట్ట, దువ్వూరు, వి.యన్.పల్లి, వల్లూరు, చక్రాయపేట, సిద్దవటం, బద్వేల్ రూరల్, పెద్దముడియం, రాజుపాలెం, చాపాడు, గోపవరం, బి.కోడూరు, సి.కె.దిన్నె, కాశినాయన, చిట్వేల్, పుల్లంపేట, చిన్నమండ్యం, కె.వి.పల్లి, కలకడ, కురబలకోట, ములకలచెరువు, రైల్వేకోడూరు రూరల్, పీలేరు రూరల్, తంబళ్లపల్లి, నిమ్మనపల్లి, పెనగలూరు, ఓబులవారిపల్లి, మదనపల్లి రూరల్
వివరాలకు: 99855 89444